


# సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com




పాలగోని రాజేష్ గౌడ్ - సంపాదకులు 9100900931 www.saisuryaa.com

ప్రచురణ, హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 60 ఎడిటర్ : పాలగోని రాజేష్ పేజీలు : 8, వెల రూ. 4, /- మంగళవారం - 20 - మే - 2025

## వర్ష బీభత్సం.. నీట మునిగిన బెంగళూరు

ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు భారీ వర్షం



ఈ ఏడాది బెంగళూరులో ఇదే అత్యధిక వర్షపాతం అంటున్న నగర వాసులు

సిల్క్ బోర్డ్ జంక్షన్, హెచ్ఆర్బీఆర్ లేఅవుట్, బొమ్మనహళ్లిలను ముంచెత్తిన వర్షం

## సీఎం సొంత గ్రామం
## కొండారెడ్డిపల్లిలో ప్రత్యేక పూజలు.. హాజరైన మంత్రులు



హైదరాబాద్: నల్లమల్ల పర్యటన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సోమవారం మధ్యాహ్నం నాగర్ కర్నూల్ జిల్లా పర్యటనలో భాగంగా తన సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లిలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ముఖ్యమంత్రికి అర్చకులు మిగతా.. 2లో

## మే 8న అమృత్‌సర్‌పై పాక్ దాడి
## : స్వర్ణ దేవాలయాన్ని కాపాడిన భారత వాయు రక్షణ వ్యవస్థ

- మే 8న అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయంపై పాక్ దాడికి యత్నం
- భారత దాడులకు ప్రతీకారంగానే పాక్ చర్య అని ఆర్మీ వెల్లడి




- ముందుగానే ఊహించి స్వర్ణ దేవాలయానికి అదనపు భద్రత
- ఆకాశ్, ఎల్-70 గన్లతో పాక్ కుట్రను భగ్నం చేసిన సైన్యం



### అందాల పోటీలకు రూ. 300 కోట్లు...
### పుష్కరాలకు రూ. 35 కోట్లేనా?

- కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద పుష్కర స్నానం ఆచరించిన బండి సంజయ్
- పుష్కరాల ఏర్పాట్లకు రూ.35 కోట్లు చాలా తక్కువని విమర్శ

2లో




### మరోసారి కాళేశ్వరం కమిషన్ విచారణ గడువు పొడిగింపు

## నల్లమల బిడ్డగా ఈ గడ్డపై నుంచి మాట్లాడుతుంటే..
# నా గుండె ఉప్పొంగుతోంది : రేవంత్

- ప్రతి ఆదివాసీ గుండెల్లో ఇందిరమ్మ చిరస్థాయిగా నిలిచిపోయింది
- నల్లమల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ప్రణాళిక
- రూ.12,600 కోట్లతో గిరిజన సంక్షేమ పనులు
- నల్లమల రైతులకు ఉచితంగా సౌర విద్యుత్ పంపుసెట్లు
- పోడు భూములను సాగులోకి తెచ్చేందుకు చర్యలు
- అచ్చంపేటను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- పహల్గామ్ ఘటన అనంతరం దేశవ్యాప్తంగా అదే చర్చ జరిగింది: రేవంత్ రెడ్డి





హైదరాబాద్ : పహల్గామ్ ఘటన తర్వాత ప్రధాని అంటే ఇందిరాగాంధీలా ఉండాలనే చర్చ దేశవ్యాప్తంగా జరిగిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇందిరాగాంధీ గతంలో పాకిస్థాన్‌తో యుద్ధం చేసి ఆ దేశాన్ని రెండు ముక్కలు చేసిన ఘనతను గుర్తు చేశారు. 50 ఏళ్లు గడిచినా ఇందిరాగాంధీ పేరును ప్రజలు తలుచు కుంటు న్నారంటే మిగతా.. 2లో

సభా వేదిక నుంచి నల్లమల్ల డిక్లరేషన్‌ను, మంత్రులతో కలిసి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ డిక్లరేషన్‌తో ఆదివాసీలు, బంజారాలు, చెంచులకు ప్రభుత్వం లబ్ధి చేకూర్చనుంది. గిరిజన సంక్షేమానికి రూ.12,600 కోట్లు పనులు చేపట్టనున్నారు. నల్లమల్ల ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు అవసరమని, గతంలో పోడు భూములు పోరు భూములుగా మారాయని, ఇప్పుడు వాటిని వ్యవసాయ యోగ్యంగా మారుస్తున్నామని సీఎం రేవంత్ అన్నారు

## రాజీవ్ యువ వికాసంపై
## బిగ్ అప్డేట్, జూన్ 2న రూ.1000 కోట్లు విడుదల




హైదరాబాద్: వజ్రం లాంటి సీఎం, వజ్రాల్లాంటి మంత్రులు హృదయాల నుంచి వచ్చిన అద్భుతమైన పథకం 'ఇందిరా సౌర గిరి జల వికాసం' అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. జూన్ 2న గిరిజన యువతకు 'రాజీవ్ యువ వికాసం' స్వయం ఉపాధి పథకం ద్వారా రూ.1000 కోట్లు మంజూరు చేస్తామన్నారు. రాజీవ్ యువ వికాసంపై బిగ్ అప్డేట్, జూన్ 2న రూ.1000 కోట్లు విడుదల మిగతా.. 2లో

### నీళ్లు లేని ఫైరింజన్లు, మాస్కులు లేని సిబ్బంది: గుల్జార్‌హౌస్
## అగ్నిప్రమాదంపై కేటీఆర్ వ్యాఖ్యలు

- చార్మినార్ గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాద స్థలాన్ని పరిశీలించిన కేటీఆర్
- అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ భద్రతపై లేదని విమర్శ

హైదరాబాద్ : గుల్జార్ హౌస్ లో అగ్నిప్రమాదం సంభవించిన ప్రదేశానికి ఫైరింజన్లు చేరుకున్నా వాటిలో నీళ్లు లేకపోవడం దారుణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అందాల పోటీలపై చూపిస్తున్న శ్రద్ధను మిగతా.. 2లో



### 140 కోట్లమందితో అవస్త పడుతున్నాం...
## భారత్ ఏమైనా ధర్మసత్రమా?

### శ్రీలంక వ్యక్తికి సుప్రీంకోర్టు ఘాటు ప్రశ్న

- శ్రీలంక శరణార్థి అభ్యర్థనను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు
- భారత్ ప్రపంచ శరణార్థులకు ధర్మశాల కాదని స్పష్టం
- 140 కోట్ల జనాభాతో మేమే సతమతమవుతున్నామన్న జస్టిస్ దత్తా
- ఆర్టికల్ 19 హక్కులు కేవలం భారత పౌరులకేనని ఉద్ఘాటన



న్యూఢిల్లీ : "ప్రపంచంలోని శరణార్థులందరికీ ఆశ్రయం కల్పించడానికి భారతదేశం ఏమీ ధర్మసత్రం కాదు. ఇప్పటికే 140 కోట్ల జనాభాతో మేం ఇబ్బందులు పడుతున్నాం. విదేశీ పౌరులందరినీ మిగతా.. 2లో



2లో

### ఏపీలో వారందరికీ
## ఉచితంగా రక్తమార్పిడి

అమరావతి : ' రాష్ట్రంలో 1900 మంది హిమోఫీలియా బాధితులున్నారు.. 2100 మంది తలసీమియాతో... ఇదే సంఖ్యలో సికిల్ సెల్ ఎనీమియాతో బాధపడుతున్నారు.. బాధితుల్ని గుర్తించి వారికి క్రమం తప్పకుండా ఉచితంగా రక్తమార్పిడి చేస్తున్నాం ' అని వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ వెల్లడించారు. విజయవాడలో రెడ్క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్త సంబంధిత (తలసేమియా, సికిల్ సెల్, హిమోఫిలియా) రుగ్మతలపై జరిగిన రాష్ట్రస్థాయి సమీక్షలో ఆయన పాల్గొన్నారు. ముందస్తు రోగ నిర్ధారణ, సంరక్షణ ప్రణాళికలు, మిగతా.. 2లో

## విశాఖ డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా...
# హాజరుకాని నేతలపై లోకేశ్ ఆగ్రహం

### కార్పొరేటర్లు తగినంత సంఖ్యలో హాజరు కాకపోవడమే దీనికి కారణం

- డిప్యూటీ మేయర్ పదవి జనసేనకు కేటాయింపు
- ఎన్నికకు పూర్తి స్థాయిలో హాజరు కాని టీడీపీ కార్పొరేటర్లు...!
- చర్యలు తీసుకోవడానికి వెనుకాడవద్దన్న లోకేశ్
- ఎన్నిక నిర్వహణకు కనీసం 56 మంది సభ్యుల కోరం అవసరం కాగా, ఇద్దరు సభ్యుల కొరత ఏర్పడింది



అమరావతి : గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) డిప్యూటీ మేయర్ ఎన్నిక అనూ హ్యంగా వాయిదా పడటం అధికార తెలుగు దేశం పార్టీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కార్పొరేటర్లు తగినంత సంఖ్యలో హాజరు కాకపోవడమే దీనికి కారణం. ఈ పరిణామంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న జరగాల్సిన జీవీఎంసీ డిప్యూటీ మేయర్ ఎన్నికకు మొత్తం 74 మంది సభ్యులకు గాను కేవలం 54 మందే హాజరయ్యారు. మిగతా.. 2లో

### శుభవార్త.. మోదీ చేతులమీదుగా
## తెలంగాణలో మూడు రైల్వేస్టేషన్లు ప్రారంభం..



కేంద్ర ప్రభుత్వం అమృత్ భారత్ స్టేషన్ స్కీం కింద దేశ వ్యాప్తంగా రైల్వే స్టేషన్ లను అభివృద్ధి చేస్తున్న విషయం తెలిసిందే, ఇదే క్రమంలో తెలంగాణా రాష్ట్రంలోనూ రైల్వే స్టేషన్ లను అభివృద్ధి చేస్తుంది. ఇక భారత ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ నెల 22న తెలంగాణా రాష్ట్రంలోని మూడు రైల్వే స్టేషన్లు పునః ప్రారంభం కానున్నాయి.

తెలంగాణా మూడు రైల్వే స్టేషన్ల పునః ప్రారంభానికి ముహూర్తం ఫిక్స్

దేశ వ్యాప్తంగా మొత్తం 102 స్టేషన్లు పునః ప్రారంభం కానుండగా, అందులో మూడు తెలంగాణా రాష్ట్ర రైల్వే స్టేషన్లు ఉన్నాయి. బేగంపేట, వరంగల్, కరీంనగర్ మిగతా.. 2లో

## కూటమి ప్రభుత్వంతో విద్యారంగ అభివృద్ధి

- 'ఉపాధి అవకాశాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం'.. మంత్రి దుర్గేష్ కీలక వ్యాఖ్యలు
- "ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్" డీఎస్సీ ట్రై మెథడ్స్ మెటీరియల్‌ను ఆవిష్కరించారు.
- మెగా డీఎస్సీ ప్రకటించిన నేపథ్యంలో ఎస్జీటీ అభ్యర్థులకు మేలు చేసేలా మెటీరియల్ రూపొందించారు
- కూటమి సర్కార్ తీసుకువచ్చిన విప్లవాత్మక సంస్కరణలతో విద్యారంగానికి పునర్వైభవం



అమరావతి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతో విద్యారంగం అభివృద్ధి జరుగుతోందని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఇవాళ(సోమవారం) వెలగపూడి సచివాలయంలోని రెండవ బ్లాక్ లో తన ఛాంబర్‌లో మంత్రి కందుల దుర్గేష్ తన చేతుల మీదుగా ఎంతో మందిని టీచర్లుగా తీర్చిదిద్దిన "ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్" వారి డీఎస్సీ ట్రై మెథడ్స్ మెటీరియల్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మిగతా.. 2లో

# వర్ష బీభత్సం.. నీట మునిగిన బెంగళూరు

న్యూఢిల్లీ : టెక్ నగరం బెంగళూరులో వర్షం బీభత్సం సృష్టిస్తోంది. ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు భారీ వర్షం ముంచెత్తింది. దాదాపు ఆరు గంటలకుపైగా ఏకధాటిగా కురిసిన కుండపోత వర్షానికి నగరం మొత్తం నీట మునిగింది. లోతట్టు ప్రాంతాలు జలాశయాలను తలపిస్తున్నాయి. ఈ ఏడాది బెంగళూరులో ఇదే అత్యధిక వర్షపాతంగా నగర వాసులు చెబుతున్నారు. నగరంలో వర్షం సృష్టించిన బీభత్సానికి సంబంధించిన వీడియోలను సామాజిక మాధ్యమాల ద్వారా షేర్ చేస్తున్నారు. ప్రసిద్ధ సిల్క్ బోర్డ్ జంక్షన్, హెచ్ఆర్‌బీఆర్ లేఅవుట్, బొమ్మనహళ్లిలను వర్షం ముంచెత్తింది. మరోవైపు బెంగళూరులో గురువారం వరకు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. కాగా, నిన్న కెంగేరిలో అత్యధికంగా 132 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు కర్ణాటక రాష్ట్ర విపత్తు పర్యవేక్షణ విభాగం వెల్లడించింది. అలాగే బెంగళూరు ఉత్తర భాగంలోని వదేరహళ్లి 131.5 మిల్లీమీటర్ల వర్షపాతంతో రెండో స్థానంలో నిలిచింది. చాలా ప్రాంతాల్లో రాత్రిపూట 100 మిల్లీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది.

## 140 కోట్లమందితో అవస్త పడుతున్నాం...

## భారత్ ఏమైనా ధర్మసత్రమా?: శ్రీలంక వ్యక్తికి సుప్రీంకోర్టు ఘాటు ప్రశ్న

మొదటి పేజి తరువాయి

చేర్చుకోవడానికి ఇది ధర్మశాల కాదు," అంటూ సుప్రీంకోర్టు ఓ శ్రీలంక జాతీయుడిపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. తనకు ఆశ్రయం కల్పించాలంటూ సదరు వ్యక్తి పెట్టుకున్న పిటిషన్‌ను శుక్రవారం కొట్టివేసింది. ఈ దేశంలో స్థిర నివాసం కల్పించాలనే హక్కు మీకెక్కడిదని ఘాటుగా ప్రశ్నించింది. జస్టిస్ దిపాంకర్ దత్తా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. శ్రీలంకలో ఒకప్పుడు క్రియాశీలంగా ఉన్న లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం (ఎల్‌టీటీఈ) ఉగ్రవాద సంస్థతో సంబంధాలు న్నాయన్న ఆరోపణలపై 2015లో సదరు శ్రీలంక జాతీయుడిని భారత్ లో అరెస్టు చేశారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల (నివారణ) చట్టం కింద 2018లో ట్రయల్ కోర్టు అతడిని దోషిగా నిర్ధారించి, పదేళ్ల జైలు శిక్ష విధించింది. అయితే, 2022లో మద్రాస్ హైకోర్టు ఈ శిక్షను ఏడేళ్లకు తగ్గించింది. శిక్షాకాలం పూర్తయ్యాక దేశం విడిచి వెళ్లాలని, అప్పటివరకు శరణార్థుల శిబిరంలో ఉండాలని ఆదేశించింది. దీంతో, సదరు శ్రీలంక తమిళ జాతీయుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. తాను వీసాపైనే భారత్‌కు వచ్చానని, స్వదేశంలో తనకు ప్రాణహాని ఉందని, తన భార్యాపిల్లలు ఇక్కడే స్థిరపడ్డారని తన పిటిషన్‌లో పేర్కొన్నాడు. శిక్ష పూర్తయి దాదాపు మూడేళ్లు కావస్తున్నా తనను ఇంకా నిర్బంధంలోనే ఉంచారని, దేశం నుంచి పంపించే ప్రక్రియ కూడా ప్రారంభించలేదని వాపోయాడు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 (జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛకు రక్షణ), ఆర్టికల్ 19 (ప్రాథమిక హక్కులు - వాక్ స్వాతంత్ర్యం, సంచార స్వేచ్ఛ వంటివి) కింద తమకు హక్కులున్నాయని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. పిటిషనర్ వాదనలపై జస్టిస్ దత్తా తీవ్రంగా స్పందించారు. "భారత్ ధర్మసత్రం కాదు" అని వ్యాఖ్యానించారు. పిటిషనర్‌ను చట్ట ప్రకారమే నిర్బంధంలోకి తీసుకున్నారని, కాబట్టి ఆర్టికల్ 21 ఉల్లంఘన జరగలేదని స్పష్టం చేశారు. ఆర్టికల్ 19 హక్కులు కేవలం భారత పౌరులకు మాత్రమే వర్తిస్తాయని తేల్చిచెప్పారు. "ఇక్కడ స్థిరపడటానికి మీకేం హక్కు ఉంది?" అని కోర్టు సూటిగా ప్రశ్నించింది. తాను శరణార్థినని, శ్రీలంకలో తన ప్రాణాలకు ముప్పు ఉందని పిటిషనర్ తరఫు న్యాయవాది పదేపదే విన్నవించినప్పటికీ, ధర్మాసనం అంగీకరించలేదు. "భారతదేశం మీ కోసం ఎదురుచూడటం లేదు. మీరు కోరుకుంటే మరో దేశానికి వెళ్లవచ్చు" అని సూచిస్తూ పిటిషన్‌ను కొట్టివేసింది. చట్టప్రకారం నిర్దేశించిన ప్రక్రియ పూర్తయిన తర్వాత పిటిషనర్‌ను శ్రీలంకకు పంపించాలని అధికారులను ఆదేశించింది.

## మే 8న అమృత్‌సర్‌పై పాక్ దాడి

## : స్వర్ణ దేవాలయాన్ని కాపాడిన భారత వాయు రక్షణ వ్యవస్థ

న్యూఢిల్లీ : మే 8న పంజాబ్‌లోని అమృత్‌సర్‌పై పాకిస్థాన్ క్షిపణులు, డ్రోన్లతో దాడికి తెగబడింది. ఈ దాడిలో ప్రధాన లక్ష్యం పవిత్ర స్వర్ణ దేవాలయం కాగా, భారత వాయు రక్షణ దళాలు అత్యంత సమర్థవంతంగా ఈ కుట్రను భగ్నం చేసి ఆలయానికి రక్షణ కల్పించాయి. తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై భారత్ జరిపిన దాడులకు ప్రతీకారంగానే పాకిస్థాన్ ఈ చర్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. భారత సైన్యంలోని 15వ ఇన్ఫాంట్రీ డివిజన్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ (జీఓసీ) మేజర్ జనరల్ కార్తీక్ సి శేషాద్రి సోమవారం ఈ వివరాలను వెల్లడించారు. స్వర్ణ దేవాలయం లక్ష్యంగా వచ్చిన అన్ని డ్రోన్లు, క్షిపణులను ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ గన్నర్లు విజయవంతంగా కూల్చివేశారని ఆయన తెలిపారు. "పాకిస్థాన్ సైన్యానికి చట్టబద్ధమైన లక్ష్యాలు ఏవీ లేవని మాకు తెలుసు. అందుకే వారు భారత సైనిక స్థావరాలు, మతపరమైన ప్రదేశాలతో సహా పౌర లక్ష్యాలపై దాడి చేస్తారని ముందే ఊహించాం. వీటిలో స్వర్ణ దేవాలయం అత్యంత ప్రధానమైనదిగా గుర్తించి, ఆలయానికి సంపూర్ణ వాయు రక్షణ కల్పించేందుకు ఆధునిక ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను అదనంగా మోహరించాం" అని మేజర్ జనరల్ వివరించారు. మే 8న పాకిస్థాన్ మానవరహిత వైమానిక ఆయుధాలు, ప్రధానంగా డ్రోన్లు మరియు సుదూర శ్రేణి క్షిపణులతో భారీ వైమానిక దాడికి పాల్పడిందని ఆయన పేర్కొన్నారు. "దీనిని ముందే ఊహించి మేము పూర్తి సన్నద్ధతతో ఉన్నాము. మా ధైర్యవంతులైన, అప్రమత్తమైన ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ గన్నర్లు పాకిస్థాన్ సైన్యం యొక్క దుష్ట పన్నాగాన్ని అడ్డుకుని, స్వర్ణ దేవాలయంపైకి వచ్చిన అన్ని డ్రోన్లు, క్షిపణులను కూల్చివేశారు. తద్వారా మా పవిత్ర స్వర్ణ దేవాలయానికి చిన్న గీత కూడా పడకుండా కాపాడాము" అని ఆయన వివరించారు. పాకిస్థానీ క్షిపణి, డ్రోన్ దాడుల నుంచి పంజాబ్‌లోని అమృత్‌సర్‌తో పాటు ఇతర నగరాలను ఆకాశ్ క్షిపణి వ్యవస్థ, ఎల్-70 ఎయిర్ డిఫెన్స్ గన్‌లతో సహా భారతీయ వాయు రక్షణ వ్యవస్థలు ఎలా కాపాడాయో సోమవారం సైన్యం ఒక ప్రదర్శన ద్వారా వివరించింది.

## రాజీవ్ యువ వికాసంపై

## బిగ్ అప్డేట్, జూన్ 2న రూ.1000 కోట్లు విడుదల


మొదటి పేజి తరువాయి

'ఇందిరా సౌర గిరి జల వికాసం' పథకం ప్రారంభం భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు అని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. దున్నేవాడిదే భూమి నినాదాన్ని ఇందిరా సౌర గిరి జల వికాసం వంటి పథకాల ద్వారా చట్టాలుగా అమలు చేస్తున్నామని అన్నారు. 20 ఏళ్ల అధికారం అచ్చంపేట నియోజకవర్గంలో 'ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం' ప్రారంభ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. తెలంగాణ గడ్డపై ఉన్న నినాదాలు చట్టాలుగా మారాలంటే మరో 20 ఏళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉండాలని అన్నారు. నల్లమల డిక్లరేషన్ అమలుచేసి గిరిజనులకు ఫలితాలు అందిస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గిరిజనులు పంట పండించుకుంచే మహిళలని చూడకుండా చెట్టుకు కట్టేసి కొట్టారని, ఎంతో మందిపై పోలీసు కేసులు పెట్టారని భట్టి విక్రమార్క ఆరోపించారు. వజ్రం లాంటి సీఎం, మంత్రులు "దేశంలోనే గొప్ప కార్యక్రమం "ఇందిర సౌర గిరి జల వికాసం పథకం". జల్, జంగల్, జమీన్, భూమి కోసం, భుక్తి కోసం పోరాటం వంటి నినాదాలను చట్టంగా మారుస్తున్న ఈ ప్రభుత్వంలో భాగం అవ్వడం వల్ల నా జన్మ ధన్యమైంది. వజ్రం లాంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వజ్రాల లాంటి మంత్రుల హృదయ అంతరాల్లోంచి ఈ పథకం ఉద్భవించింది" - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభివృద్ధి ఫలితాలు ప్రజలకు అందకుండా, ప్రభుత్వంపై నిత్యం కుట్రలు చేస్తున్నారని భట్టి ఆరోపించారు. ప్రభుత్వంపై ఒక మాట అన్న, కుట్ర చేసిన అది రాష్ట్ర ప్రజలపై కుట్రగానే భావిస్తామన్నారు. జూన్ 2న రూ.1000 కోట్లు జూన్ 2న గిరిజన యువతకు 'రాజీవ్ యువ వికాసం' స్వయం ఉపాధి పథకం ద్వారా రూ.1000 కోట్లు మంజూరు చేస్తామని భట్టి విక్రమార్క ప్రకటించారు. నల్లమల సాక్షిగా ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ఆరంభం మాత్రమేనని, రాబోయే రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయబోతున్నామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మొత్తం కేబినెట్... నల్లమల్ల సాక్షిగా మాట ఇస్తున్నామన్నారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా ఉమ్మడి కుటుంబాన్ని, సమాజాన్ని నిర్మించబోతున్నామని చెప్పారు.

## నీళ్లు లేని ఫైరింజన్లు, మాస్కులు లేని సిబ్బంది

## : గుల్జార్‌హౌస్ అగ్ని ప్రమాదంపై కేటీఆర్ వ్యాఖ్యలు


మొదటి పేజి తరువాయి



అగ్ని ప్రమాదాల నివారణపై కూడా చూపాలని సూచించారు. ఇలాంటి దుర్ఘటనల్లో ఇంకో ప్రాణం పోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. హైదరాబాద్‌లోని చార్మినార్ సమీపం లోని గుల్జార్‌హౌస్ లో జరిగిన ఘోర అగ్నిప్రమాద స్థలాన్ని కేటీఆర్ సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "రాజకీయాలు చేయడానికి నేను ఇక్కడికి రాలేదు. ప్రభుత్వాలు ప్రజల ప్రాణాలను కాపాడటంపై ప్రధానంగా దృష్టి సారించాలి" అని స్పష్టం చేశారు. కేవలం ఐదు లక్షల రూపాయల పరిహారం ప్రకటించి చేతులు దులుపుకోవడం సరికాదని, ప్రాణ నష్టం జరగకుండా చూడటమే ముఖ్యమని అభిప్రాయపడ్డారు. అగ్నిప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు తక్షణమే రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. "ముఖ్యమంత్రే హోం శాఖను కూడా పర్యవేక్షిస్తున్నందున, ఆయన స్వయంగా ఇలాంటి ఘటనా స్థలాలకు వస్తే అధికారులు మరింత బాధ్యతాయుతంగా, చురుగ్గా పనిచేయడానికి ఆస్కారం ఉంటుంది" అని కేటీఆర్ సూచించారు. వేసవి కాలం ప్రారంభం కావడానికి ముందే అగ్నిమాపక శాఖ అధికారులతో ప్రభుత్వం ఉన్నతస్థాయి సమీక్షా సమావేశాలు నిర్వహించి, భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని ఆయన కోరారు. "అగ్నిమాపక యంత్రాలు ఘటనా స్థలానికి చేరుకున్నప్పటికీ, వాటిలో నీళ్లు లేవని తెలిసింది. అలాగే, సిబ్బందికి సరైన రక్షణ మాస్కులు కూడా అందుబాటులో లేకపోవడం విచారకరం. ప్రమాద స్థలానికి వచ్చిన అంబులెన్స్‌లో ఆక్సిజన్ సిలిండర్ కూడా లేకపోవడం అత్యంత దురదృష్టకరం" అంటూ కేటీఆర్ ప్రభుత్వ లోపాలను ప్రస్తావిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగర చరిత్ర లో ఇదే అత్యంత భారీ అగ్ని ప్రమాదమని పేర్కొన్న కేటీఆర్, "నిన్నటి రోజు అత్యంత దుర్భరమైనది. బాధితులు, మృతుల కుటుంబ సభ్యుల ఆవేదన వర్ణించడానికి కూడా మాటలు రావడం లేదు" అని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# నల్లమల బిడ్డగా ఈ గడ్డపై నుంచి మాట్లాడుతుంటే.. నా గుండె ఉప్పొంగుతోంది : రేవంత్

మొదటి పేజి తరువాయి



ఆమె పాలన ఎంత గొప్పదో అర్థమవుతుందన్నారు. ప్రతి ఆదివాసీ గుండెల్లో ఇందిరమ్మ చిర స్థాయిగా నిలిచిపోయిందని అన్నారు. నల్లమల ప్రాంత సమగ్రాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. పోడు భూములను వ్యవసాయానికి అనుకూలంగా మార్చే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి 'ఇందిర సౌర గిరి జల వికాసం' పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఇదే వేదికపై 'నల్లమల డిక్లరేషన్'ను కూడా ఆయన ఆవిష్కరించారు. ఒకప్పుడు వెనుకబాటుకు నిలయంగా ఉన్న నల్లమల ప్రాంతం నుంచి ముఖ్యమంత్రి హోదాలో మాట్లాడటం గర్వకారణంగా ఉందని, తన గుండె ఉప్పొంగిపోతోందని ఆయన అన్నారు. తాను పాలమూరు, నల్లమల ప్రాంత వాసినని సగర్వంగా చెప్పునల్లమల బిడ్డగా ఈ గడ్డపై నుంచి ఇక్కడ నిలబడి మాట్లాడుతుంటే తన గుండె ఉప్పొంగుతోందని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా "ఇందిర సౌర గిరి జల వికాసం" పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. తెలంగాణలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, పార్టీ నేతలు సహా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అచ్చంపేట నియోజకవర్గాన్ని దేశానికి ఆదర్శంగా నిలిచే.. మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని.. ఆ దిశగా అధికారులకు సూచనలు చేశానని చెప్పారు. సభా వేదిక నుంచి నల్లమల్ల డిక్లరేషన్‌ను, మంత్రులతో కలిసి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ డిక్లరేషన్‌తో ఆదివాసీలు, బంజారాలు, చెంచులకు ప్రభుత్వం లబ్ధి చేకూర్చనుంది. గిరిజన సంక్షేమానికి రూ.12,600 కోట్లు పనులు చేపట్టనున్నారు. నల్లమల్ల ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు అవసరమని, గతంలో పోడు భూములు పోరు భూములుగా మారాయని, ఇప్పుడు వాటిని వ్యవసాయ యోగ్యంగా మారుస్తున్నామని సీఎం రేవంత్ అన్నారు. పోడు భూములపై పోరాటం చేసిన వారిని జైల్లో పెట్టిన చరిత్ర గత ప్రభుత్వానిది అంటూ ఎద్దేవా చేశారు. పోడు భూముల్లో సోలార్ పంపుసెట్లను అందించి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిది అని కొనియాడారు. ప్రస్తుతం వ్యవసాయంలో ఉపయోగిస్తున్న కరెంట్ పంప్ సెట్ల స్థానంలో 100 రోజుల వ్యవధిలో సోలార్ పంప్ సెట్లు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. రైతులు ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేకుండా.. ప్రభుత్వమే నూటికి నూరు శాతం ఖర్చును భరిస్తుందని చెప్పారు. రైతులకు 5 హెచ్‌పీ , 7.5 హెచ్‌పీ సామర్థ్యం గల సోలార్ పంప్ సెట్లు ఉచితంగా అందిస్తామన్నారు. వ్యవసాయ అవసరాలకు వినియోగించిన తరువాత మిగిలిన విద్యుత్‌ను ప్రభుత్వం సేకరించి.. ఆ విలువను మహిళా రైతుల ఖాతాల్లో ప్రతి నెల జమ చేస్తుందని వివరించారు. ఈ విధంగా ప్రతి రైతు నెలకు రూ. 3 వేల నుంచి 5 వేల వరకు అదనంగా సంపాదించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతే కాకుండా ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ. 60 వేల కోట్లు రైతుల కోసం ఖర్చు చేసిందని గుర్తు చేశారు. సన్నాలు పండించే రైతులకు మద్దతు ధరతోపాటు రూ. 500 బోనస్ అందిస్తున్నామని రేవంత్ తెలిపారు. వరి వేస్తే ఉరే అనే పరిస్థితుల నుంచి వరి వేస్తే సిరి అనే పరిస్థితులు కల్పించామని స్పష్టం చేశారు. పేదలందరికీ సన్న బియ్యం అందించి వారి ఆత్మగౌరవాన్ని మరింత పెంచామని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో 3 కోట్ల 10 లక్షల మంది పేదలకు సన్న బియ్యం.. 50 లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు సీఎం. ఆడబిడ్డలను ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశామని.. వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగించామని వివరించారు. అదానీ, అంబానీలతో పోటీ పడేలా ఆడబిడ్డలకు తమ ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని వెల్లడించారు. పాలమూరోల్లకు పాలన చేతకాదన్న వాళ్లకు.. తెలంగాణను నెంబర్ వన్ గా నిలబెట్టగలమని నిరూపించామన్నారు. ఎంతోమంది ప్రధానులు అయినా.... ప్రతీ తండాలో.. పేదవాడి గుండెల్లో నిలిచిపోయింది మాత్రం ఇందిరమ్మ మాత్రమేనని కొనియాడారు. మరోవైపు 'ఇందిర సౌర గిరి జల వికాసం' పేరు పలకటానికి కష్టంగా ఉందని.. పథకం పేరను "ఇందిర సోలార్ గిరి జల వికాసం"గా మార్చాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను విజ్ఞప్తి చేశారు. సౌర అనే బదులు సోలార్ అని పెడితే మా వాళ్లకు అల్కక అర్థమైతది అంటూ సీఎం రేవంత్ చెప్పారు.

## అందాల పోటీలకు రూ. 300 కోట్లు...

## పుష్కరాలకు రూ. 35 కోట్లేనా?

మొదటి పేజి తరువాయి

పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద పవిత్ర స్నానం ఆచరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇంత పెద్ద పుష్కర పండుగకు రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ. 35 కోట్లు మాత్రమే విడుదల చేయడం ఏర్పాట్లకు ఏమాత్రం సరిపోదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లో జరిగిన కుంభమేళాకు కోట్లాది మంది భక్తులు వస్తే, అక్కడి బీజేపీ ప్రభుత్వం తగినన్ని నిధులు కేటాయించి ఘనంగా నిర్వహించిందని బండి సంజయ్ గుర్తుచేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చి ఉంటే, పుష్కరాలను కుంభమేళా తరహాలో కోట్లాది మంది భక్తులను తరలించి ఎంతో వైభవంగా నిర్వహించేవాళ్లమని ఆయన వ్యాఖ్యానించారు. "అందాల పోటీలకు రూ. 300 కోట్లు కేటాయించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు రూ.35 కోట్లు కేటాయించడం ఎంతవరకు సమంజసం?" అని ఆయన ప్రశ్నించారు. పుష్కరాలను కేవలం ఈ ప్రాంతానికే పరిమితం చేయడం సరైన పద్ధతి కాదని, వచ్చే పుష్కరాలకైనా ఎక్కువ బడ్జెట్ కేటాయించి ఘనంగా నిర్వహించాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోవడంతో ఈ ప్రాంతానికి చెడ్డపేరు వచ్చిందని, కనీసం ఈ పుష్కరాల ద్వారానైనా మంచి పేరు రావాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.

## కూటమి ప్రభుత్వంతో విద్యారంగ అభివృద్ధి

మొదటి పేజి తరువాయి

ఆంధ్రప్రదేశ్ అకాడమీ పాఠ్య పుస్తకాల ఆధారంగా, ప్రస్తుత సిలబస్ ప్రకారం గణితం, విజ్ఞాన, సాంఘిక శాస్త్రం ట్రై మెథడ్స్ మెటీరియల్‌ను రూపొందించిన విషయ నిపుణులు బాలరాజును మంత్రి దుర్గేష్ అభినందించారు. దీంతో పాటు 1500 కు పైగా బిట్స్ కలిగిన బుక్ లెట్ సైతం ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. డీఎస్సీకి ప్రిపేర్ అవుతున్న అభ్యర్థుల్లో స్వీయ లోపాలు సవరించుకునే ప్రాక్టీస్ బిట్స్‌తో పాటు గత పరీక్షల్లో ఇచ్చిన ప్రశ్నాపత్రాలతో ఉన్న మెటీరియల్ అభ్యర్థులకు ఉపకరిస్తుందని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వం 16 వేలకు పైగా పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించిన నేపథ్యంలో ఎస్జీటీ అభ్యర్థులకు మేలు చేసేలా మెటీరియల్ రూపొందించారని ప్రశంసించారు. రాష్ట్ర విద్యార్థులకు రాయితీ పై మెటీరియల్ అందించాలని, అదే విధంగా ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న శిక్షణ తరగతుల్లో డీఎస్సీ అభ్యర్థులకు అవసరమైన మెలకువలు అందించాలని తెలిపారు. సమాజాభివృద్ధిలో విద్యారంగానిది కీలకపాత్ర అని మంత్రి దుర్గేష్ అన్నారు. కూటమి సర్కార్ తీసుకువచ్చిన విప్లవాత్మక సంస్కరణలతో విద్యారంగానికి పునర్వైభవం వచ్చిందన్నారు. ఏపీలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

## విశాఖ డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా...


## హాజరుకాని నేతలపై లోకేశ్ ఆగ్రహం


మొదటి పేజి తరువాయి

ఎన్నిక నిర్వహణకు కనీసం 56 మంది సభ్యుల కోరం అవసరం కాగా, ఇద్దరు సభ్యుల కొరత ఏర్పడింది. దీంతో అధికారులు ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే కౌన్సిల్ సభ్యులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టమైన ఆదేశాలు జారీ అయినప్పటికీ, పలువురు గైర్హాజరు కావడం గమనార్హం. ఈ పరిణామాలపై టీడీపీ అధిష్ఠానం సీరియస్‌గా దృష్టి సారించింది. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, ఈ ఎన్నికకు గైర్హాజరైన కార్పొరేటర్లకు తక్షణమే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని రాష్ట్ర నాయకత్వాన్ని ఆదేశించినట్లు సమాచారం. కొందరిపై కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడవద్దని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన కీలక సూచనలు చేసినట్లు తెలిసింది. ఈ పరిణామాలపై ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ... జీవీఎంసీలో తమకు కావాల్సినంత సంఖ్యాబలం ఉందని తెలిపారు. "డిప్యూటీ మేయర్ అభ్యర్థి ఎంపిక విషయంలో నిర్ణయం తీసుకోవడంలో కొంత ఆలస్యం జరిగిన మాట వాస్తవమే. గత రాత్రి 11 గంటలకు ఆ పదవిని జనసేన పార్టీకి కేటాయించాలని నిర్ణయించాం" అని పల్లా తెలిపారు. టీడీపీలో కూడా ఆ పదవిని ఆశించేవారు ఉన్నారని ఆయన గుర్తుచేశారు. ఎన్నిక వాయిదా పడటానికి సమన్వయ లోపం కూడా ఒక కారణమని, అందుకే ఈ ఇబ్బంది తలెత్తిందని ఆయన అంగీకరించారు. జీవీఎంసీ కౌన్సిల్‌కు సభ్యులంతా హాజరవుతారని, దీనికి తాను పూర్తి బాధ్యత వహిస్తానని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. జరగనున్న ఎన్నికకు సభ్యులందరూ హాజరై, డిప్యూటీ మేయర్ ఎన్నిక ప్రశాంతంగా ముగిసేలా చూడాలని పార్టీ శ్రేణులకు అధిష్ఠానం నుంచి గట్టి ఆదేశాలు అందినట్లు తెలుస్తోంది. ఈ పరిణామం విశాఖ రాజకీయాల్లో కొంత అలజడి సృష్టించింది.

## ఏపీలో వారందరికీ ఉచితంగా రక్తమార్పిడి

మొదటి పేజి తరువాయి






రక్త వ్యాధుల సమగ్ర నిర్వహణ కోసం విధానాల రూపకల్పనపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమం రక్త సంబంధిత వ్యాధులపై అవగాహన పెంచడానికి ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయ పడ్డారు. బాధితులకు స్క్రీనింగ్, చికిత్స అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆరోగ్య సంరక్షణలో దేశంలోనే ఏపీని ను అగ్రస్థానంలో నిలపాలన్నదే నా ఆకాంక్ష అని తెలిపారు. జన్యుపరంగా వారసత్వంగా వస్తున్న వ్యాధి ఇది.. వ్యాధిని ముందుగా గుర్తించడం చాలా ముఖ్యం అన్నారు. రాష్ట్రంలోని 5 ఐసిహెచ్‌యస్ సెంటర్ల ద్వారా ముందస్తు వ్యాధి నిర్ధారణ పరీక్ష చేస్తున్నామని వెల్లడించారు. వ్యాధి నిర్ణారణ అయిన వారికి ప్రభుత్వం ఉచితంగా చికిత్స అందిస్తుంద ని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో 19 లక్షల మందికి సికిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్ చేయాల్సి ఉండగా, 10 లక్షల 50 వేల మందికి స్క్రీనింగ్ చేశారని వెల్లడించారు. ఇందులో 19,000 మంది పైగా క్యారియర్స్ ఉన్నారు.. 2100 మందికి వ్యాధి నిర్ధారణ అయిందని తెలిపారు. జన్యుపరమైన సికిల్‌సెల్ ఎనీమియా స్క్రీనింగ్ తర్వాత గుర్తింపు కార్డులిస్తున్నాం అన్నారు. నోడలాఫిసర్లకు అవగాహన కల్పించేందుకు రెండు రోజుల పాటు శిక్షణ ఉపయోగపడుతుందన్నారు

## శుభవార్త.. మోదీ చేతులమీదుగా

## తెలంగాణలో మూడు రైల్వేస్టేషన్లు ప్రారంభం..

మొదటి పేజి తరువాయి

రైల్వే స్టేషన్ లను ప్రధాని మోదీ వర్చువల్ గా ప్రారంభించనున్నారు. ఇక ప్రధాని చేతుల మీదుగా పునః ప్రారంభం కానున్న రైల్వే స్టేషన్ల వివరాలలోకి వెళితే 26.55 కోట్ల రూపాయల వ్యయంతో అత్యాధునికంగా బేగంపేట రైల్వే స్టేషన్ అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద తెలంగాణలోని బేగంపేట రైల్వే స్టేషన్‌ను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పునరాభివృద్ధి చేశారు. 26.55 కోట్ల రూపాయల వ్యయంతో పునరాభివృద్ధి చేశారు. కొత్త స్టేషన్ భవనం,12 మీటర్ల వెడల్పు గల ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ప్లాట్‌ఫామ్ షెల్టర్, లిఫ్టులు/ఎస్కలేటర్లు, కొత్త వెయిటింగ్ హాల్, కొత్త టాయిలెట్లు ఇలా ప్రయాణికుల సౌకర్యార్థం అన్ని మౌలిక వసతులను కల్పించారు.

### ఎయిర్పోర్ట్ తరహాలో సర్వాంగ సుందరంగా వరంగల్ రైల్వే స్టేషన్

అత్యాధునిక వసతులతో బేగంపేట రైల్వే స్టేషన్ ను ఒక ఎయిర్పోర్ట్ తరహాలో అభివృద్ధి చేశారు. ఇదే సమయంలో 25.41 కోట్ల నిధులచే అధునాతన వరంగల్ రైల్వే స్టేషన్ భవనం పునః ప్రారంభానికి సిద్ధమైంది. ఎయిర్పోర్ట్ తరహాలో అత్యాధునిక వసతులతో వరంగల్ రైల్వే స్టేషన్ లో విశాలమైన ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ఎస్కలేటర్లు , లిఫ్టులు, ర్యాంపులు, ల్యాండ్ స్కేపింగ్, ఆధునిక ఆహారశాలలు, వాణిజ్య సముదాయాలు నిర్మించారు.

### పునః ప్రారంభానికి రెడీ అయిన కరీంనగర్ రైల్వే స్టేషన్

అదేవిధంగా మౌలిక వసతులకు ప్రాధాన్యమిస్తూ కార్పోరేట్ తరహాలో ఏసీ వెయిటింగ్ హాల్స్ నిర్మించారు. రైల్వే స్టేషన్ మొత్తం సీసీటీవీ పరిధిలో ఉంచడంతోపాటు పచ్చదనం, పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఈ నెల 22 తేదీన దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా వర్చువల్ పద్ధతిలో ఆదునీకరించిన కరీంనగర్ రైల్వేస్టేషన్ ను ప్రారంబించనున్నారు. అమృత్ భారత్ స్టేషన్ క్రింద 2023 ఆగష్టు లో పీఎం నరేంద్ర మోదీ ప్రారంభించారు.

### 30 కోట్ల రూపాయలతో కరీంనగర్ రైల్వే స్టేషన్ అభివృద్ధి

అప్పటి నుండి ఇప్పటివరకు వివిధ రకాల అభివృద్ధి పనులు జరిగాయి. 30 కోట్ల రూపాయలతో స్టేషన్ అభివృద్ధి లో భాగంగా అప్రోచ్ రోడ్,6 బుకింగ్ కౌంటింగ్ సెంటర్,వికాలంగులకు ప్రత్యేక బుకింగ్ కౌంటర్, 12 మీటర్ వెడల్పైన ఫుట్ ఓవర్ బ్రిడ్జి, రెండు ఎస్కలేటర్లు, స్టేషన్ ముందు పార్క్, వెయిటింగ్ హాల్, అన్ని రకాల సైన్ గుర్తులు ఏర్పాటు చేసారు. తెలంగాణ లోని మూడు రైల్వేస్టేషన్ లు 22 న ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. ఇంకా 37 స్టేషన్ లలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి.

## సీఎం సొంత గ్రామం


## కొండారెడ్డిపల్లిలో ప్రత్యేక పూజలు.. హాజరైన మంత్రులు


మొదటి పేజి తరువాయి

పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రాష్ట్రం, రైతులు సుభిక్షంగా ఉండాలని భగవంతుని ప్రార్థించినట్లు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ మంత్రి శ్రీధర్ బాబు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, కల్వకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ బాలాజీ సింగ్, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వివిధ నియోజకవర్గాల శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, అనిరుద్ రెడ్డి, ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, వాకాటి శ్రీహరి, బాలు నాయక్ రామ్మోహన్రెడ్డి, ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి కాళేశ్వరం

## కమిషన్ విచారణ గడువు పొడిగింపు





హైదరాబాద్: తెలంగాణ సర్కార్ మరోసారి కాళేశ్వరం కమి షన్ విచారణ గడువును పొడి గిం చింది. ఈనెల 31వ తేదీతో కమి సన్ గడువు ముగుస్తున్న నేపథ్యంలో దానిని జూలై 31వ తేదీ వరకూ పొడిగిస్తూ

తాజాగా నిర్ణయం తీసుకుంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లోని మేడిగడ్డ బ్యారేజి కుంగిపోయిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాళేశ్వరం ఎత్తిపోతల బ్యారేజీల్లో అవకతవకలపై ఉమ్మడి ఏపీ రిటైర్డ్ చీఫ్ జస్టిస్ పిసి ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్ వేసింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువును మరోసారి పొడిగించింది. తొలుత ఈనెల (మే నెల)లోనే తుది రిపోర్ట్ ఇస్తామని కమిషన్ లీక్ ఇచ్చినప్పటికీ.. జూలై 31వ తేదీ వరకూ పొడిగించడంతో విచారణపై ఉత్కంఠ నెలకొంది. ప్రజాప్రతినిధులకు నోటీసులు ఇచ్చి విచారణ చేస్తారనే చర్చ నడుస్తోంది.

# హైదరాబాద్‌లో మరో అగ్నిప్రమాదం.. భవనంలో చిక్కుకున్న 53 మంది!



**హైదరాబాద్, :** హైదరాబాద్‌లోని మైలార్ దేవ్ పల్లెలో మరో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది.. మూడంతస్తుల భవనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. భవనంలో 53 మంది చిక్కుకున్నారు. భవనం నుంచి బయటికి వెళ్లేందుకు ఉన్న మెట్ల దగ్గరే భారీ అగ్నిప్రమాదం జరిగింది. భవనంలోని వాళ్లంతా.. టెర్రస్ పైకి వెళ్లి ఆహాకారాలు చేశారు. సంఘటన స్థలానికి మూడు ఫైర్ ఇంజన్లు చేరుకున్నాయి. లాడర్స్ ద్వారా టెర్రస్ పైన ఉన్న వాళ్ళని కిందికి దించారు. రెండవ అంతస్తు లో ఉన్న వాళ్ళందరిని మెట్ల ద్వారా కిందికి తీసుకొచ్చారు. ఫైర్ సిబ్బంది మొత్తం 53 మందిని రక్షించారు. అందులో 20 మంది చిన్న పిల్లలు ఉన్నారు. సకాలంలో భవనం వద్ద చేరి మంటలార్పడంతో 53 మంది ప్రాణాలతో బయటపడ్డారు. కాగా.. హైదరాబాద్‌లోని పాతబస్తీ మీర్‌చౌక్‌లో ఈరోజు ఘోర అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో 17 మంది దుర్మరణం చెందారు. గుల్జార్‌హౌస్ సమీపంలోని ఒక భవనంలో ఆదివారం ఉదయం ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో మొత్తం నాలుగు కుంటుంబాల సభ్యులు మంటల్లో చిక్కుకున్నారు. భవనంలో మొత్తం 30 మంది సభ్యులు ఉండగా.. అందులో రెస్క్యూ సిబ్బంది 10 మందిని కాపాడారు. మంటలు వేగంగా వ్యాప్తి చెందడంతో 10 మంది స్పృహ తప్పి అక్కడే పడిపోయారు.ు

## ఓల్డ్ సిటీలో అగ్ని ప్రమాదం.. బీఆర్ఎస్ నేతలకు కేటీఆర్ కీలక ఆదేశం..




**హైదరాబాద్, :** హైదరాబాద్ అగ్ని ప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఓల్డ్ సిటీలోని గుల్జార్ హౌస్ వద్ద జరిగిన అగ్నిప్రమాద ఘటన వివరాలు తెలిసి అత్యంత షాక్‌కు, బాధకు గురయ్యానన్నారు. ఈ విషాద ఘటన హృదయవిదారకంగా ఉందని.. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు నా హృదయపూర్వక సంతాపం తెలియజేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసిన ఆయన.. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరారు. ఈ అగ్నిప్రమాదం త్వరగా అదుపులోకి రావాలని ఆశిస్తూ, ప్రార్థిస్తున్నానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకొని క్షతగాత్రులకు మెరుగైన ఉచిత చికిత్స అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ అగ్నిప్రమాదం నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలకు కేటీఆర్ కీలక ఆదేశాలిచ్చారు. పార్టీ శ్రేణులు ఈ సంక్షోభ సమయంలో అవసరమైన ఏ సహాయానికైనా అందుబాటులో ఉంటారన్నారు.. ఈ ఘటనలో బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు బీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు అధికారులతో కలిసి పనిచేస్తారని చెప్పారు. స్థానిక బీఆర్ఎస్ నేతలకు ప్రమాద స్థలం వద్ద సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ప్రభుత్వం ఈ అగ్నిప్రమాదానికి కారణాలను లోతుగా విచారించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత కుటుంబాలకు తగిన నష్టపరిహారం ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఓల్డ్ సిటీతో పాటు హైదరాబాద్ నగరంలో అగ్ని భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని, అగ్నిమాపక శాఖ సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు. ఈ విషాద సమయంలో హైదరాబాద్ ప్రజలందరూ ఐక్యంగా నిలిచి, బాధితులకు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## పవన్ రిక్వెస్ట్ కు సై- ఆ బెడదకు చెక్

**అమరావతి,:** ఏపీకి కర్ణాటక ప్రభుత్వం ఆరు కుంకీ ఏనుగులను బహూకరించనుంది. ఈ నెల 21వ తేదీన బెంగళూరులోని వాటిని ఏపీకి అప్పగించనుంది కర్ణాటక. దీనికోసం బెంగళూరులోని విధానసౌధ వద్ద ఓ భారీ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. దీనికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే హాజరుకానున్నారు. ఏపీ తరఫున అటవీ మంత్రిత్వ శాఖను పర్యవేక్షిస్తోన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇందులో పాల్గొననున్నారు. ఆయన సమక్షంలో కర్ణాటక ప్రభుత్వం ఈ ఆరు ఏనుగులను అప్పగించనుంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తయినట్లు మంత్రి ఈశ్వర్ ఖండ్రే వెల్లడించారు. రంజన్, దేవా, మాస్తి, కరుణ, కృష్ణ, అభిమన్యు అనే ఏనుగులు కర్ణాటక నుంచి ఏపీకి రానున్నాయి. రంజన్, దేవా, మాస్తి, కరుణ ఏనుగులను కొడగు జిల్లాలోని దుబారె ఎలిఫెంట్ క్యాంప్ నుంచి తరలించనున్నారు. కృష్ణ, అభిమన్యును శివమొగ్గ జిల్లాలోని సక్రెబైలు నుంచి తీసుకొస్తారు. తొలుత వాటిని చిత్తూరుకు తరలిస్తారు. ఇవన్నీ కూడా కుంకీ ఏనుగులు. అంటే- ఇతర ఏనుగుల గుంపును ఇవి నియంత్రించగలుగుతాయి. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అటవీ ఏనుగులు తరచూ జనావాసాల్లోకి రావడం పంట పొలాలను ధ్వంసం చేస్తోన్న నేపథ్యంలో.. వాటిని నియంత్రించడానికి ఈ కుంకీ ఏనుగులను ఏపీ ప్రభుత్వం తీసుకుని రానుంది. ఈ ఏనుగులతో పాటు వాటి మావటులు ఏపీకి వస్తారు. కొద్దిరోజుల పాటు ఇక్కడే ఉంటారు. ఇక్కడి వాతావరణానికి అలవాటు పడటం, ఆ ఏనుగుల గురించి అటవీ సిబ్బంది, ఉద్యోగులకు శిక్షణ ఇచ్చిన తరువాత వాళ్లు మళ్లీ స్వరాష్ట్రానికి తిరిగి వెళ్తారని తెలుస్తోంది. ఏనుగుల గుంపు జనావాసాలకు తరలిరావడం కర్ణాటకలో కూడా సర్వ సాధారణమే. చామరాజనగర, కొడగు, హసన్, మైసూరు, చిక్ మగళూరు వంటి జిల్లాల్లో అవి తరచూ గ్రామాలు, పంటపొలాలపై దండెత్తుతుంటాయి. అలాంటి సమస్య ఇక్కడా ఉన్నప్పటికీ- కర్ణాటక ప్రభుత్వం కుంకీ ఏనుగులను ఏపీకి తరలించడం పట్ల విమర్శలు తలెత్తుతున్నాయి. గత ఏడాది ఆగస్టు 8వ తేదీన పవన్ కళ్యాణ్.. బెంగళూరులో సిద్ధరామయ్య, మంత్రి ఈశ్వర్ ఖండ్రేలను కలిసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలోని అటవీ సిబ్బందికి, ఏనుగులను నియంత్రించే కార్యకలాపాల్లో శిక్షణ ఇవ్వాలని అప్పట్లో కోరారు. సెప్టెంబర్ 27వ తేదీన ఈశ్వర్ ఖండ్రే కూడా విజయవాడలో పవన్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏనుగుల అప్పగింతకు సంబంధించి ఈ రెండు రాష్ట్రాల మధ్య అవగాహన ఒప్పందం కుదరింది.

## ఘనంగా ఆలమూరు శ్రీనివాస రెడ్డి జన్మదిన వేడుకలు.



అనంతపురం : వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీపీ ఆలమూరు శ్రీనివాస రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీపీ ఆలమూరు శ్రీనివాస రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని జిల్లా వైసీపీ కార్యక్రమంలో వైసీపీ నేతల ఆధ్వర్యంలో ఆలమూరు శ్రీనివాస రెడ్డి చేత కేక్ కట్ చేయించి పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టిన రోజులు మరిన్ని జరుపుకోవాలని,భవిష్యత్ లో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు గౌస్ బేగ్,పెన్నోబిలేశు,సైఫుల్లా బేగ్,నరసింహులు,మారుతీ నాయుడు,దిలీప్ రెడ్డి,రవితేజ, మాలపాటి శ్రీనివాసులు,అనిల్ కుమార్ గౌడ్,రామచంద్రారెడ్డి, రాజారత్నం, రంగారెడ్డి, సారం నారాయణరెడ్డి, రామాంజుల రెడ్డి,అశోక్ కుమార్, నవీన్ కుమార్,గువ్వల రాజేష్ రెడ్డి,కాలేష, డిష్ రంగారెడ్డి, వడ్డే రామచంద్ర,పుల్లారెడ్డి, బలరాం,అరవింద్ కుమార్ రెడ్డి, రామమూర్తి, పరందామ తదితరులు పాల్గొన్నారు.

# భారత్, అఫ్గాన్ స్నేహ గీతం



### అఫ్గాన్ విదేశాంగ మంత్రితో మాట్లాడిన భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్
### పహల్గాం ఉగ్రవాద దాడిని ఖండించినందుకు కృతజ్ఞతలు
### పాకిస్తాన్‌ను ఏకాకిని చేసే దిశగా భారత్ వ్యూహరచన
### ప్రాంతీయ ప్రయోజనాల కోసం అఫ్గాన్‌కు స్నేహహస్తం
### రెండు దేశాల మధ్య మరింత బలపడనున్న సంబంధాలు

శత్రువుకు శత్రువు మిత్రుడు అన్నట్లుగా భారత్, అఫ్గానిస్తాన్ దేశాలు స్నేహగీతం పాడుకుంటున్నాయి. శతాబ్దాల క్రితం అఖండ భారత్‌లో భాగమైన రెండు దేశాల మధ్య మళ్లీ సంబంధాలు బలపడే సూచనలు కనిపిస్తున్నాయి. భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ తాజాగా అఫ్గానిస్తాన్ విదేశాంగ మంత్రితో మాట్లాడారు. పహల్గాం ఉగ్రవాద దాడిని ఖండించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. 2021 ఆగస్టులో తాలిబన్లు అఫ్గానిస్తాన్‌ను మరోసారి ఆక్రమించిన తర్వాత అక్కడి మంత్రితో అధికారికంగా మాట్లాడడం ఇదే మొదటిసారి కావడం విశేషం. భవిష్యత్తులో రెండు దేశాల మధ్య సంబంధాలు బలపడడం ఖాయమని చెప్పడానికి ఇదొక నిదర్శనమని నిపుణులు పేర్కొంటున్నారు. అఫ్గాన్‌లోని తాలిబన్ ప్రభుత్వం పట్ల భారత్ ఇటీవల సానుకూల వైఖరి ప్రదర్శిస్తోంది. ఇది మున్ముందు పూర్తిస్థాయి వ్యూహాత్మక ద్వైపాక్షిక బంధంగా మారిన ఆశ్చర్యం లేదు. 1999లో ఉగ్రవాదులు భారత విమానాన్ని హైజాక్ చేసి, అఫ్గానిస్తాన్‌లోని కాందహార్‌లో దించిన సంగతి తెలిసిందే. ప్రయాణికులను రక్షించడానికి సైనిక ఆపరేషన్ చేపట్టేందుకు భారత్ సిద్ధపడగా, అప్పటి తాలిబన్ ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. దాంతో ఇరుదేశాల మధ్య సంబంధాలు చాలావరకు తెగిపోయాయి. తదనంతర పరిణామాల నేపథ్యంలో రెండు దేశాలు మళ్లీ ఒక్కటవుతున్నాయి.

తాలిబన్ల రాకతో దెబ్బతిన్న సంబంధాలు

శతాబ్దాల పాటు అఖండ భారత్‌లో అంతర్భాగంగా కొనసాగిన అఫ్గనిస్తాన్ 18వ శతాబ్దంలో ప్రత్యేక దేశంగా విడిపోయిందని చరిత్రకారులు చెబుతుంటారు. అమెరికా, రష్యా మధ్య ఆధిపత్య పోరుకు అఫ్గాన్ ఒక వేదికగా మారింది. చాలా ఏళ్లపాటు ఈ పోరాటం కొనసాగింది. 1973లో అఫ్గాన్ రిపబ్లిక్ దేశంగా అవతరించింది. అఫ్గాన్‌ను భారత్ అధికారికంగా గుర్తించింది. తమ మిత్రదేశంగా ప్రకటించింది. 1996 దాకా ఇరుదేశాల మధ్య ఎలాంటి విభేదాలు తలెత్తలేదు. సాధ్యమైనంత వరకు పరస్పరం సహకరించుకున్నాయి. 1996లో తాలిబన్ల ప్రాబల్యం మొదలైంది. పాకిస్తాన్ అండతో తాలిబన్లు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అఫ్గాన్‌లో తాలిబన్ సర్కార్‌ను గుర్తించేందుకు భారత్ నిరాకరించింది. విమానం హైజాక్ ఘటన తర్వాత పరిస్థితి దిగజారింది. భారత్-అఫ్గాన్ సంబంధాలు పూర్తిగా చెడిపోయాయి. ఆ తర్వాత అమెరికాలో ప్రపంచ వాణిజ్య కేంద్రంపై అల్‌ఖైదా ఉగ్రవాదుల దాడి, అఫ్గాన్‌పై అమెరికా యుద్ధం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. అమెరికా మద్దతుతో అఫ్గాన్‌లో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. 2021లో అమెరికా తన సేనలను అఫ్గాన్ నుంచి ఉపసంహరించుకోవడంతో తాలిబన్లు గద్దెనెక్కారు.

### ఇన్నాళ్లూ రహస్యంగా చర్చలు!

మళ్లీ అధికారంలోకి వచ్చిన తాలిబన్లతో భారత ప్రభుత్వం తొలుత అంటీముట్టనట్లుగానే వ్యవహరించింది. వేచి చూసే ధోరణి అవలంబించింది. భారత్%-%అఫ్గాన్ మధ్య సంబంధాలు మానవతా సాయం, సాంస్కృతిక, క్రీడల రంగానికే పరిమితం అయ్యాయి. అఫ్గాన్ క్రికెటర్లు ఇండియాలో పోటీల్లో పాల్గొన్నారు. ఇరుదేశాల మధ్య చాలాసార్లు రహస్యంగా చర్చలు జరిగినట్లు వార్తలు వచ్చాయి. కానీ, భారత్ వాటిని ఖండించింది. మరోవైపు సంబంధాలు మెరుగవుతున్న సూచనలు స్పష్టంగా కనిపించాయి. ఈ ఏడాది జనవరి 8వ తేదీన భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రం మిస్రీ అఫ్గాన్ విదేశాంగ మంత్రితో సమావేశమయ్యారు. పహల్గాం ఉగ్రవాద దాడి నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ సైతం అఫ్గాన్ విదేశాంగ మంత్రితో మాట్లాడారు. ప్రాంతీయ ప్రయోజనాల కోణంలో అఫ్గాన్‌ను సన్నిహిత దేశంగా మార్చుకోవాలని భారత్ భావిస్తున్నట్లు సమాచారం.

పాకిస్తాన్‌కు ఇక ముసళ్ల పండుగే

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో గత నెల 22వ తేదీన ఉగ్రవాదులు 26 మంది పర్యాటకులను పొట్టనపెట్టుకున్నారు. ఈ దాడికి పాకిస్తాన్ నుంచే కుట్ర జరిగినట్లు భారత్ గుర్తించింది. ఉగ్రవాదులను, వారి మద్దతుదారులను అంతం చేయాలన్న లక్ష్యంతో ఆపరేషన్ సిందూర్ ప్రారంభించింది. పాకిస్తాన్‌లోని ఉగ్రవాద శిబిరాలను, వైమానిక స్థావరాలను నేలమట్టం చేసింది. ఉగ్రవాదం పీడను శాశ్వతంగా వదిలించుకోవడంతోపాటు దక్షిణాసియాలో తనకు తలనొప్పిగా మారిన పాకిస్తాన్‌ను ఏకాకిని చేసే దిశగా భారత్ అడుగులు వేస్తోంది. వ్యూహాలకు పదును పెడుతోంది. అందులో భాగంగానే అఫ్గానిస్తాన్‌కు స్నేహహస్తం అందిస్తోంది. రాబోయే రోజుల్లో భారత్, అఫ్గాన్ మరింత సన్నిహితంగా మారితే పాకిస్తాన్‌కు ఇక్కట్లు తప్పవని నిపుణులు అంటున్నారు. ఆర్థిక, వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకోవాలని భారత్, అఫ్గాన్ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

### పాక్-అఫ్గాన్ మధ్య రగులుతున్న విభేదాలు

తాలిబన్లకు తండ్రి లాంటి పాకిస్తాన్, తాలిబన్ల పాలనలో ఉన్న అఫ్గానిస్తాన్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే స్థాయిలో విభేదాలు రగులుతున్నాయి. ఇరుదేశాల మధ్య సరిహద్దు గొడవలు ముదురుతున్నాయి. తాలిబన్లు తమ చెప్పుచేతల్లో ఉండకుండా స్వతంత్రంగా వ్యవహరిస్తుండడం పాకిస్తాన్ జీర్ణించుకోలేకపోతోంది. ఇస్లామాబాద్, కాబూల్ నడుమ సంబంధాలు వేగంగా పతనమవుతున్నాయి. తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్తాన్(టీటీపీ) అనే సంస్థ పాకిస్తాన్‌లోని ఖైబర్ పఖ్తూంక్వా, బలూచిస్తాన్ ప్రావిన్స్‌ల్లో ఇటీవల దాడులకు పాల్పడింది. టీటీపీకి తాలిబన్ సర్కారు అండదండలు ఉన్నాయని పాక్ ఆరోపిస్తోంది. అఫ్గాన్ గడ్డపైనుంచే టీటీపీ కార్యకలాపాలు సాగిస్తోందని మండిపడుతోంది. టీటీపీ దాడులకు ప్రతీకారంగా గత ఏడాది డిసెంబర్‌లో పాక్ సైన్యం అఫ్గాన్‌లోని పాక్తీకా ప్రావిన్స్‌లో వైమానిక దాడులు నిర్వహించింది. ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేశామని పాక్ ప్రకటించింది. ఈ దాడుల పట్ల తాలిబన్లు తీవ్రంగా స్పందించారు. పాకిస్తాన్‌కు తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. మరోవైపు సరిహ ద్దుల్లో కంచె వేసేందుకు పాక్ ప్రయత్నిస్తుండగా, తాలిబన్లు అడ్డుకుంటున్నారు. బ్రిటిష్ పాలకులు నిర్ధారించిన డురాండ్ లైన్‌ను సరిహద్దు రేఖగా ఇస్లామాబాద్ గుర్తిస్తుండగా, అఫ్గాన్ అందుకు ఒప్పుకోవడం లేదు. మరోవైపు 2023లో వేలాది మంది అఫ్గాన్ శరణార్థులను పాక్ ప్రభుత్వం బలవంతంగా బ యటకు వెళ్లగొట్టింది. ఈ వ్యవహారంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి.

# ట్రంప్ మరో పిడుగు.. 5 శాతం రెమిటెన్స్ పన్ను

### గ్రీన్‌కార్డుదారులకు కూడా వర్తింపు
### జూలై 4 నుంచి అమలయ్యే అవకాశం
### ఏటా రూ.3 లక్షల కోట్లు పంపే ఎన్నారైలు
### వాటిపై ఆధారపడే కుటుంబాలకు కష్టకాలమే
### యూఎస్‌కు మాత్రం రూ.15 వేల కోట్ల ఆదాయం



మీరు అమెరికాలో ఉంటున్నారా? భారత్‌లోని మీ కుటుంబానికి ప్రతి నెలా డబ్బులు పంపుతున్నారా? అయితే ఇకపై మరో పన్ను బాదుడుకు సిద్ధంగా ఉండండి. అలా పంపే ప్రతి లక్ష రూపాయలకూ రూ.5 వేల చొప్పున ట్రంప్ ముక్కు పిండి మరీ వసూలు చేయనున్నారు. రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ భారత అమెరికన్ల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తున్న అధ్యక్షుడు ఈ మేరకు ప్రతిపాదనను తాజాగా తెరపైకి తెచ్చారు. దాని ప్రకారం అమెరికాలోని వలసదారులు తమ మాతృదేశాలకు పంపే మొత్తాలపై 5 శాతం పన్ను విధించనున్నారు. అమెరికా పౌరులు కానివారందరికీ ఇది వర్తిస్తుంది. గ్రీన్‌కార్డుదారులతో పాటు హెచ్-1బీ, ఎఫ్-1 లేదా జే-1 తదితర వీసాలపై అక్కడ ఉంటున్న భారతీయులంతా ఈ నిర్ణయంతో తీవ్రంగా ప్రభావితులవుతారు. ట్రంప్ దీనికి 'వన్ బిగ్, బ్యూటిఫుల్ బిల్' అని పేరు పెట్టుకుని మురిసిపోతున్నారు. ఈ బిల్లుకు అధికార రిపబ్లికన్లు మద్దతిస్తుండగా ఎన్నారైల మద్దుతుదారుగా పేరున్న విపక్ష డెమొక్రటిక్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. బిల్లు ప్రస్తుతం ప్రతినిధుల సభ పరిశీలనలో ఉంది. అక్కడ, అనంతరం సెనేట్‌లో ఆమోదముద్ర పడితే జూలై 4 నుంచి అమల్లోకి వస్తుంది.

### మనోళ్లకు పెద్ద దెబ్బ

అమెరికాలో ఉంటున్న భారతీయుల సంఖ్య 45 లక్షల పై చిలుకే. వారిలో చాలామంది ఉన్నత స్థాయి ఉద్యోగులు, వ్యాపారవేత్తలు తదితరులే. వాళ్లు భారత్‌కు ఏటా భారీ మొత్తాలు పంపుతుంటారు. మామూలు ఉద్యోగులు చేసేవాళ్లు కూడా భారత్‌లోని తమ కుటుంబాల పోషణ, తల్లిదండ్రుల వైద్య ఖర్చులు తదితరాల నిమిత్తం ప్రతి నెలా టంచనుగా డబ్బులు పంపుతుంటారు. ఇక్కడ రియల్ ఎస్టేట్లో పెట్టుబడులు పెడుతుంటారు. రెమిటెన్స్ పన్ను దెబ్బకు ఇకపై మనవాళ్లు పంపే మొత్తాలు భారీగా తగ్గడం ఖాయమని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఫలితంగా మన విదేశీ మారకద్రవ్య నిల్వలపైనా ప్రతికూల ప్రభావం పడవచ్చంటున్నారు. "భారత్ తిరిగొచ్చి ఇక్కడే స్థిరపడాలని భావించే అమెరికా ఎన్నారైలు సంపాదించే ప్రతి డాలర్‌పైనా 5 శాతం కోత పడ్డట్టే లెక్క. భారీ మొత్తాలు పంపే ఆలోచనలో ఉన్నవాళ్లు జూలైకి ముందే ముగించుకోవడం మేలు" అని సూచిస్తున్నారు.

### జీవనాధారంపై దెబ్బ

రెమిటెన్సుల పన్ను వర్తింపు విషయమై ప్రతిపాదనలో ఎలాంటి మినహాయింపులూ ప్రతిపాదించలేదు. కనుక ఎంత తక్కువ మొత్తం పంపినా బాదుడు ఖాయమే. దాంతో వాటిపైనే ఆధారపడే ఎన్నో భారత కుటుంబాలను ఇది తీవ్రంగా ప్రభావితం చేయనుంది. "పిల్లల్ని అమెరికా పంపిన తల్లిదండ్రుల్లో చాలామంది వారిపైనే ఆధారపడి ఉంటారు. ఇంటి అద్దె, లేదా ఈఎంఐలు మొదలుకుని వైద్య ఖర్చుల దాకా పిల్లలు నెల నెలా పంపే డబ్బులే ఆధారం. రెమిటెన్సులంటే కేవలం ఆర్థిక కార్యకలాపాలు కావు. లక్షలాది మందికి జీవనాధారాలు. దీన్ని ఆ మానవీయ కోణం నుంచి చూడాలి. కానీ ట్రంప్ పక్కా వ్యాపార ధోరణితో వ్యవహరిస్తున్నారు" అంటూ ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నారై రెమిటెన్సులపై బాగా ఆధారపడే మన రియల్ ఎస్టేట్, బ్యాంకింగ్ తదితర రంగాలపై ప్రతికూల ప్రభావం ఖాయమని చెబుతున్నారు.

రెమిటెన్సుల్లో భారతే టాప్

ప్రపంచం మొత్తంలో విదేశాల నుంచి అత్యధికంగా రెమిటెన్సులు వచ్చేది భారత్‌కే. 2024లో వాటి మొత్తం ఏకంగా 130 బిలియన్ డాలర్లు! అంటే దాదాపు రూ.10.7 లక్షల కోట్లు. అందులో 28 శాతం, అంటే రూ.3 లక్షల కోట్ల (32 బిలియన్ డాలర్ల) మేరకు వాటా భారత అమెరికన్లదే. ఆ లెక్కన 5 శాతం రెమిటెన్సు పన్ను రూపేణా అమెరికాకు ఏటా ఒక్క ఎన్నారైల మీదే అప్పనంగా రూ.15 వేల కోట్ల ఆదాయం సమకూరనుంది!

### అక్రమ పన్నే!

రెమిటెన్స్ పన్ను విధింపు చట్టారీత్యా చూసినా సరికాదన్నది ఆర్థిక నిపుణుల వాదన. "ఇది చాలా అన్యాయమైన ప్రతిపాదన. వేలాది మైళ్లు వలస వెళ్లి అనేక కష్టాలకోర్చి తమవారికి అండగా నిలుస్తున్నందుకు, స్వదేశాల్లో పెట్టుబడులు పెడుతున్నందుకు శిక్షిస్తున్నట్టుగా ఉంది. పైగా అమెరికాకు అన్ని రకాల కేంద్ర, రాష్ట్ర పన్నులు చెల్లించిన మీదట మిగుల్చుకున్న మొత్తంపై దీన్ని చెల్లించాల్సి ఉంటుంది. ఇది కచ్చితంగా అక్రమమే. ఇందులో రాజకీయ ఉద్దేశాలు కొట్టొచ్చినట్టు కన్పిస్తున్నాయి" అని వారంటున్నారు. ఈ ప్రతిపాదనపై డెమొక్రాట్ సభ్యులు కాంగ్రెస్‌లో తీవ్ర అభ్యంతరాలు వెలిబుచ్చారు. వలస సమాజాలను, ముఖ్యంగా అల్పాదాయ కుటుంబాలను ఈ పన్ను అన్యాయంగా పీల్చి పిప్పి చేస్తుందని వాదించారు. మితవాద రిపబ్లికన్లు కూడా వారితో గొంతు కలుపుతున్నారు.

# ఏటీఎంలకు డిజిటల్ గ్రహణం!

దేశంలో డిజిటల్ లావాదేవీల విప్లవం ఆటోమేటెడ్ టెల్లర్ మెషీన్ (ఏటీఎం)లకు గండి కొడుతోంది. ఒకపక్క బ్యాంకింగ్ వ్యవస్థలో నగదు చెలామణీ అంతకంతకూ ఎగబాకుతూ ఆల్‌టైమ్ గరిష్టాల్లో కొనసాగుతోంది. మరోపక్క ఏటీఎంలు మాత్రం తగ్గుముఖం పడుతున్నాయి. బ్యాంకులు కొత్తగా తెరుస్తున్న ఏటీఎంల కంటే మూసేస్తున్నవే ఎక్కువ కావడం విశేషం! కొత్తిమీర కట్ట నుంచి బైకులో పెట్రోలు దాకా దేనికైనా డిజిటల్ చెల్లింపులే నడుస్తున్నాయిప్పుడు! మన దైనందిన ఆర్థిక లావాదేవీల్లో యూపీఐ పేమెంట్స్ అంతలా పెనవేసుకుపోయాయి మరి. దీంతో ఏటీఎంల నుంచి నగదు విత్‌డ్రాలు కూడా తగ్గుతున్నాయి. ఇదిలా ఉంటే, ఒకప్పుడు మెయిన్ రోడ్లపైనే కాకుండా సందుల్లో కూడా ఎడాపెడా ఏటీఎంలను తెరిచిన బ్యాంకులు.. ఇప్పుడు చడీచప్పుడు లేకుండా వాటికి తాళాలేస్తున్నాయి. ఆర్‌బీఐ నిబంధనల మేరకు ఏటీఎం ఉచిత లావాదేవీలపై పరిమితులు విధించడం, ఏటీఎం ఇంటర్-ఆపరబిలిటీ, వేరే బ్యాంకుల కస్టమర్లు ఏటీఎంలను ఉపయోగించుకునేటప్పుడు విధించే ఇంటర్‌చేంజ్ ఫీజు పెరుగుదల పెద్దగా లేకపోవడంతో బ్యాంకులు ఏటీఎంల నిర్వహణ బిజినెస్ పట్ల పెద్దగా ఆసక్తి చూపడం లేదు. కొత్త ఏటీఎంల ఏర్పాటుకు ముఖం చాటేస్తున్నాయి. బ్యాంకింగ్ రంగంలో దేశవ్యాప్తంగా 2023 డిసెంబర్ నాటికి 2,19,882 ఏటీఎంలు ఉండగా, 2024 డిసెంబర్ నాటికి వీటి సంఖ్య 2,14,398కి తగ్గిపోయింది. అంటే దాదాపు ఏడాది వ్యవధిలో 5,484 ఏటీఎంలను ఎత్తేశాయన్నమాట! ముఖ్యంగా ఆఫ్‌సైట్ (బ్యాంకు బ్రాంచ్‌లలో కాకుండా ఇతర లొకేషన్లలో ఉన్నవి) ఏటీఎంల విషయంలో ఈ కోత భారీగా ఉంది. 2022 సెప్టెంబర్లో గరిష్టంగా 97,072 ఆఫ్‌సైట్ ఏటీఎంలు ఉండగా.. 2024 డిసెంబర్ నాటికి ఇవి 85,913కి తగ్గిపోవడం గమనార్హం.

డిజిటల్ రయ్...

బ్యాంకింగ్ వ్యవస్థలో నగదు చెలామణీ ప్రస్తుతం ఆల్‌టైమ్ గరిష్ట స్థాయిలో రూ.34.7 లక్షల కోట్లకు పైగానే ఉంది. పెద్ద నోట్ల రద్దు (డీమానిటైజేషన్) నుంచి చూస్తే రెట్టింపైంది. మన స్థూల దేశీయోత్పత్తి



(జీడీపీ)లో ఇది 12 శాతం కింద లెక్క. ఇంతలా నగదు వ్యవస్థలో ఉన్నప్పటికీ, ఏటీఎంల సంఖ్య పెరక్కపోగా.. అంతకంతకూ తగ్గుతుండటం విశేషం. ఆర్‌బీఐ గణాంకాల ప్రకారం ప్రస్తుతం దేశంలో ప్రతి లక్ష మంది జనాభాకు 15 ఏటీఎంలు మాత్రమే ఉన్నాయి. కాగా, 2024 పూర్తి ఏడాదికి చూస్తే, 17,200 కోట్ల యూపీఐ లావాదేవీలు జరిగాయి. 2023తో పోలిస్తే (11,760 కోట్లు) 46 శాతం దూసుకెళ్లాయి. మరోపక్క, ఆర్‌బీఐ అనుమతితో ఈ నెల 1 నుంచి ఏటీఎం చార్జీలను బ్యాంకులు పెంచేశాయి. దీంతో ఉచిత లావాదేవీల పరిమితి దాటితే, ప్రతి లావాదేవీకి ఇప్పు డున్న రూ.21 చార్జీ రూ.23కు పెరిగింది. నెలకు సొంత బ్యాంకుల ఏటీఎంలలో 5, ఇతర బ్యాంకుల ఏటీఎంల విషయాని కొస్తే మెట్రోల్లో అయితే 3, నాన్ మెట్రోల్లో 5 లావాదేవీలు ఉచితం. క్యాష్ విత్‌డ్రాతో పాటు బ్యాలెన్స్ ఎంక్వయిరీ వంటివన్నీ లావాదేవీగానే పరిగణిస్తున్నారు.

ఎనీటైమ్ సమస్యలు...!

కొన్ని బ్యాంకులు బ్రాంచ్‌ల వద్ద ఏటీఎంలను బాగానే నిర్వహిస్తున్నప్పటికీ,ఆఫ్‌సైట్‌ఏటీఎంల విషయంలో అంటీముట్టనట్టుగా వ్యవహరిస్తున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎప్పుడు చూసినా సాంకేతిక సమస్యలు, లేదంటే క్యాష్ లేకపోవడం వంటివి కస్టమర్లకు నిత్యకృత్యంగా మారుతున్నాయి. దీంతో అత్యవసరంగా క్యాష్ విత్‌డ్రా చేసుకోవాలంటే రెండు మూడు ఏటీఎంలకు తిరగాల్సి వస్తోందనేది అధిక శాతం మంది ఖాతాదారుల ఫిర్యాదు. 'దేశంలో ప్రస్తుత ఏటీఎంల ట్రెండ్‌ను పరిశీలిస్తే, బ్యాంకింగ్ రంగంలో టెక్నాలజీ, ముఖ్యంగా డిజిటల్ మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మరోపక్క, బ్యాంకింగ్ సేవలు తక్కువగా ఉన్న మారుమూల ప్రాంతాలపై బ్యాంకులు దృష్టి పెట్టడం కూడా మొత్తంమీద ఏటీఎంలు తగ్గుముఖం పట్టడానికి కారణం' అని ఆన్‌లైన్ పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్ ఏజీఎస్ ట్రాన్సాక్ట్ టెక్నాలజీస్ చైర్మన్ రవి బి. గోయల్ అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల విలీనాల నేపథ్యంలో నెట్‌వర్క్ స్థిరీకరణ జరిగినట్లు ఆయన పేర్కొన్నారు.

34.7 లక్షల కోట్లు: బ్యాంకింగ్ వ్యవస్థలో చెలామణీలో ఉన్న నగదు (జీడీపీలో ఇది 12 శాతం). 2,14,398: 2024 డిసెంబర్ నాటికి దేశంలో ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకుల మొత్తం ఏటీఎంల సంఖ్య (స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు, పేమెంట్ బ్యాంకులు సహా). ఇందులో 1,28,485 ఆన్‌సైట్, 85,913 ఆఫ్‌సైట్ ఏటీఎంలు ఉన్నాయి. 36,000: దేశంలో వైట్ లేబుల్ ఏటీఎంల సంఖ్య దాదాపుగా. ప్రస్తుతం ఈపీఎస్, ఇండియా1 పేమెంట్స్, హిటాచి పేమెంట్ సర్వీసెస్, టాటా కమ్యూనికేషన్స్ పేమెంట్ సొల్యూషన్స్, వక్రంగీ.. ఈ ఐదు ప్రైవేటు కంపెనీలు వైట్ లేబుల్ ఏటీఎం ఆపరేటర్లుగా ఉన్నాయి. 17,200 కోట్లు : 2024లో యూపీఐ లావాదేవీల సంఖ్య (రోజువారీగా సగటు విలువ రూ. 74,990 కోట్లు)

## వేముల్ నర్వ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

### పాల్గొన్న స్పెషల్ ఆఫీసర్ ఎంఈఓ చంద్ర శేఖర్



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మే19): కేశంపేట్ మండల పరిధిలోని వేముల్ నర్వ గ్రామపంచాయతీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు కు భూమి పూజ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. వేములనర్వ గ్రామ పంచాయతీ కి 42 ఇండ్లను మంజూరు చేసిన ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ ఇచిన హామీలను నెరవేరుస్తున్నరని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన వేముల నర్వ గ్రామ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఈ కార్యక్రమంలోస్పెషల్ ఆఫీసర్ ఎంఈఓ చంద్ర శేఖర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మీ ,ఇందిరమ్మ ఇంటి కమిటీ మెంబర్లు శివమ్మ,గోపాల్,నర్సింలు,గ్రామ పంచాయితీ ప్రజలు మల్లేష్,ఆనంద్,మండల కాంగ్రెస్ కమిటీ యువజన సంఘం ఉప అధ్యక్షుడు అవ్వ రాఘవేందర్,కార్బర్ ఆంజనేయులు,శ్రీను, ప్రభాకర్ ,నర్సింలు,మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మనోహర్ గౌడ్ పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

### అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మే 19): పేదల సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు, 4వ వార్డు, 19వ, 20వ వార్డు, 21 వ వార్డులలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను ఇస్తామని తెలిపారు. గతంలో కూడా కాంగ్రెస్ హయాంలోనే ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరిగిందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో పేదలకు ఇళ్లు ఇవ్వకుండా మోసం చేసిందని ఆయన అన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ రాజ్యంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. పేదలకు అండగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ కమ్యూనిస్టుగా పుచ్చలపల్లి సుందరయ్య

### స్వాతంత్ర్య సమరయోధుడు
### సాయుధ పోరాటంలో కీలకమైన నాయకుడు
### పేద ప్రజలే తమ పిల్లలుగా అనుకున్న వ్యక్తి
### యాచారంలో ఘనంగా 40వ వర్ధంతి వేడుకలు



యాచారం సూర్య న్యూస్ (మే 19):. భారతదేశంలో ఆదర్శ కమ్యూనిస్టు నేతగా పుచ్చలపల్లి సుందరయ్య పేరు పొందాడు. సోమవారం యాచారం మండల కేంద్రంలో సుందరయ్య వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి సిపిఎం మండల నాయకులు ఆలంపల్లి నరసింహ, పెరుమండ్ల అంజయ్య, చందు నాయక్, పెంద్యాల బ్రహ్మయ్య, జంగయ్య పార్టీ శాఖ కార్యదర్శిలు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... ఆయన నెల్లూరు జిల్లా, అలగనిపాడు గ్రామంలో భూస్వామ్య, రెడ్డి కుటుంబంలో జన్మించాడు. కుల వ్యవస్థ నిరసించిన సుందర్ రామ్ రెడ్డి లోనే, రెడ్డి అనే కుల సూచికకు తొలగించుకున్నాడు. వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాడి తమ ఇంటి నుండి పోరాటం ప్రారంభించారు. పేద ప్రజలే, తమ పిల్లలుగా భావించి, ప్రజల కోసం ప్రజా ఉద్యమాల నడిపి నాయకుడని గుర్తు చేసుకున్నారు. అటువంటి నాయకుల్ని స్మరించుకోవడం, ఆయన భార్య సిపిఎం లోని నాయకురాలుగా పనిచేసింది. 1948 నుండి 1952 వరకు అజ్ఞాతంలో ఉన్నారు. 1952లో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడుగా, మెంబర్గా కొనసాగారు. నెహ్రూ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు సుందరయ్య ప్రత్యక్ష నాయకుడుగా కొనసాగారు. పేద ప్రజల కోసం అనేక చట్టాలను పోరాడి సాధించుకున్నారు. కానీ ప్రస్తుతం కార్పొరేట్ శక్తుల కోసం పనిచేస్తున్నారని సిపిఎం నేతలు విమర్శించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కీలకమైన వ్యక్తిగా సుందరయ్య కొనసాగారు. పేద ప్రజలకు లక్ష ఎకరాలు భూములు పంచిన ఎర్రజెండా నాయకత్వంలో ఈయన ఒకరని గుర్తు చేశారు. సిపిఎం సభ్యులు తావు నాయక్, ఎం జె వినోద్ కుమార్, బాలరాజ్, లాజర్, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాయి పెళ్లికి పూస్తే మెట్టెలు

## బహుకరణ సొంత డబ్బులతో పుస్తె

### మెట్టెలు బహుకరణ కృతజ్ఞతలు తెలిపిన కుటుంబీకులు



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మే 19): పేద ఇంటి అమ్మాయిలకు నేనున్నాను అంటూ భరోసా ఇస్తున్న కానం ప్రేమ్ కుమార్ గౌడ్. కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వడ్ల లలిత ఆచారి మనవరాలు పెళ్ళికి పెండ్లి కుమారుని తరుపున సమర్పించాల్సిన పుస్తె, మెట్టెలను ప్రేమ్ కుమార్ గౌడ్ కుటుంభ సభ్యులకు అంధజేశారు. కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రవీందర్ గౌడ్ ,భారతమ్మ, ఉదయ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్ ,శ్రీశైలం యాదవ్ ,రఘు ఉన్నారు.

## సైబర్ నేరగాళ్ల తో అప్రమత్తంగా ఉండాలి

### ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు



యాచారం సూర్య న్యూస్ (మే 19):. సైబర్ నేరాలు రోజురోజుకీ పెరిగిపోతున్న క్రమంలో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏసీపి కేపీవి రాజు పేర్కొన్నారు. సోమవారం మాల్ నల్లవెల్లి ఎక్స్ రోడ్డు వద్ద ప్రజలకు సైబర్ నేరాలు, దొంగతనాలు, చైన్ స్నాచింగ్, మాదకద్రవ్యాల నియంత్రణ ఇతర వాటిపై అవగాహన కల్పించారు. మహిళలు వాహనాలపై వెళ్తున్న క్రమంలో కొంగుతో ఆభరణాలను భద్రపరుచుకోవాలని అన్నారు. లేదంటే అదే అదునుగా భావించి ఆభరణాలను దొంగలు దొంగిలించే అవకాశం ఉంటుందన్నారు. పెరిగిపోతున్న టెక్నాలజీకి అనుగుణంగా సైబర్ నేరగాళ్లు విస్తృతమయ్యారని పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్లు ఏదో ఆశ చూపి మాటల గారడీ చేస్తారని ఫోన్ చేసి బ్యాంకు ఖాతా, ఆధార్ ఇతర వివరాలు అడిగి రహస్య సమాచారం ద్వారా బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తారన్నారు. ముఖ్యంగా యువత ఆన్లైన్ గేములకు, మాదకద్రవ్యాల వాడకానికి యువత దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వాడకంతో యువత శక్తి విచ్ఛిన్నమవుతుందని దాడులు, నేరాలు పెరిగిపోతున్నాయన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ నందీశ్వర్ రెడ్డి, ఎస్సై మధు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లి మండలం నూతన ఎస్ ఐ అజ్మీర రమేష్



సాయి సూర్య న్యూస్ కొండమల్లేపల్లి మే 19 : కొండమల్లేపల్లి నూతన ఎస్సైగా రమేశ్ బాధ్యతలు కొండమల్లేపల్లి నూతన ఎస్సైగా అజ్మీర రమేశ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు . అంతకు ముందు ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్సై ముత్యల రామ్మూర్తి చింతపల్లి బదిలీపై వెళ్లారు . నూతన ఎస్సై అజ్మీర రమేశ్ దేవరకొండ పట్టణంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ బదిలీపై కొండమల్లేపల్లికి వచ్చారు . పోలీస్ స్టేషన్ సిబ్బంది నూతన ఎస్సైకి స్వాగతం పలికారు .

## బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి



సాయి సూర్య న్యూస్ కొండమల్లేపల్లి మే 19 : కొండమల్లేపల్లి మండలం చెన్నారం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రామావత్ జగన్ నాయక్, మాజీ సర్పంచ్ కళ దామోదర్ రెడ్డి, కృష్ణ రెడ్డి, మోహన్ నాయక్,శీనయ్య,గురవ చారి, సాయిలు,వెంకటేష్,విశ్వనాధం, రామకృష్ణ, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ

సాయి సూర్య న్యూస్ కొండమల్లేపల్లి మే 19 :కొండమల్లెపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయంలో చదివి,ఉపాధి లేని వారు ఇన్ఫోసిస్ సౌజన్యంతో నిర్వహించే వృత్తి నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కొండమల్లేపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శౌరీలు గారు సూచించారు. 2017-2020 మధ్య చదివిన19-25 ఏళ్ల వయసు కలిగిన గురుకుల పూర్వ విద్యార్థులకు రాష్ట్ర సంక్షేమ గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల వారు కొండమల్లెపల్లిలోని కళాశాలలో మూడు రోజుల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## చింతపల్లి ఠాణా హవ్వల్దారుగా ముత్యాల రామ్మూర్తి



చింతపల్లి,సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మే 19 : చింతపల్లి మండల నూతన ఠాణా హువల్దారు (సబ్ ఇన్స్పెక్టర్) గా ముత్యాల రామ్మూర్తి సోమవారం విధుల్లో చేరారు. ఇటీవల స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ ఐగా బీనమోని యాదయ్య విధులు నిర్వర్తించి బదిలీపై హైదరాబాదులోని డి జి పి కార్యాలయానికి వెళ్లారు. కొండ మల్లెపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించిన సబ్ ఇన్స్పెక్టర్ ఎం.రామ్మూర్తి చింతపల్లి మండలానికి బదిలీపై విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన బాధ్యతలు స్వీకరించి మాట్లాడుతూ... లా అండ్ ఆర్డర్ పై ప్రత్యేకంగా నిఘా ఉంచడం జరుగుతుందన్నారు. శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, మట్కా, గుట్కా, పేకాట, ఇసుక అక్రమ రవాణా, అక్రమ మద్యం తదితర అంశాలకు సంబంధించి ఎట్టి పరిస్థితిలోనూ రాజీపడే ప్రసక్తి లేదన్నారు. ఫ్రెండ్లీ పోలీస్ విధానంతో ప్రతి ఒక్కరికి న్యాయం చేకూర్చేందుకు కృషి చేస్తామని, అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిరోజు వాహనాల తనిఖీ, సిబ్బంది సహకారంతో నేరాల నియంత్రణకు కృషి చేస్తామన్నారు. మండలంలోని పలు గ్రామాలలో గుర్తుతెలియని వ్యక్తులు సంచరించినట్లయితే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. ఈ సందర్భంగా విధుల్లో చేరిన ఎస్సై రామ్మూర్తికి పాత్రికేయ మిత్రులు, పోలీస్ సిబ్బంది స్వాగతం పలికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. చింతపల్లి ఎస్సైగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ముత్యాల రామ్మూర్తి

## ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండ్ ప్రక్రియను గడువులోపు పూర్తి

### చేయాలి సంబంధిత ఎంపీడీవోలకు మున్సిపల్ కమిషనర్లకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశం.



రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మే 19: సోమవారం జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండ్ ప్రక్రియ, రాజీవ్ యువ వికాసం, తాగునీటి పై సంబంధిత ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు తమ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించడం జరిగింది. ఈనెల 25వ తేదీ వరకు గ్రౌండింగ్ ప్రక్రియ మొత్తం 100 శాతం పూర్తి చేయాలని ఎంపీడీవోలకు, మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. మంజూరి అయిన ప్రతి ఒక్కటి గ్రౌండ్ చేయాలని తెలిపారు. స్పెషల్ డ్రైవ్ లాగా నిర్వహిస్తూ ఎంపీడీవోస్, మున్సిపల్ కమిషనర్లు అందరూ గడువు లోపు ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండ్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. రాజీవ్ వికాసం పై సమీక్షిస్తూ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి



కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వము దరఖాస్తులను ఆహ్వానించడం జరిగింది. మండలాల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా తాగునీటి పై సమీక్షిస్తూ వేసవిలో ఇప్పటి వరకు జిల్లాలో తాగునీటి సమస్యలు రాకుండా బాగా పని చేయడం జరిగిందని, రాబోయే 20 రోజుల వరకు కూడా ఇదే విధంగా ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పని చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, డిఆర్ఓ సంగీత, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, ఆర్డీఓలు వెంకట్రెడ్డి, అనంత్ రెడ్డి, డీఆర్డీఎ పిడి శ్రీలత, మైనార్టీ వెల్ఫేర్ అధికారి నవీన్ కుమార్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి కేషురామ్, ఈడీ ఎస్. సి. కార్పొరేషన్ పద్మావతి, ఈఈ మిషన్ భగీరథ రాజేశ్వర్ రావు, ఎఈ లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్య

## ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలి



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మే 19: జాతీయ సిపిఎం పార్టీ వ్యవస్థాపక నిర్మాత వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని వారి ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని కార్మిక సంఘ డివిజన్ నాయకులు ఉడు గుంట్ల రాములు పేర్కొన్నారు. సోమవారం చింతపల్లి మండల పరిధిలోని కురంపల్లి గ్రామంలో స్వర్గీయ పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల రహిత సమాజం భూస్వామ్య దోపిడి పీడనలు పాలకవర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఆయన చేసిన అలుపెరగని పోరాటం, చేసిన తెగువ చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఆనాటి నుండి నేటి వరకు పార్టీ కేంద్ర,రాష్ట్ర, ప్రజా వ్యతిరేక విధానాలు ఎప్పటికప్పుడు ఎండగాడుతూ ప్రజల పక్షాన రైతన్న పక్షాన నిలబడి ఉద్యమాలు చేపడుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, విధానాలను ఎదుర్కొనేందుకు కార్యకర్తలంతా సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య, రామచంద్రం, నరసింహ, వెంకటయ్య, చంద్రయ్య, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోడు భూముల సమస్య పరిష్కరించి రైతులకు పట్టాలివ్వాలి

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహ్మా రెడ్డి.






దేవరకొండ,సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మే 19 :ప్రజా పాలనలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహ్మా రెడ్డి అన్నారు. సోమవారం సిపిఐ నేరేడుగోమ్ము మండల 4వ, మహాసభ జిల్లా సమితి సభ్యులు యసాని పాండురంగా రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిదిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై మహాసభ ప్రారంభానికి ముందు ఏర్పాటు చేసిన సిపిఐ జండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఎర్రజండా పోరాడుతుందని అధికారం లేకున్నా ప్రజల పక్షాన నిలబడిన ఎర్రజండా 100 ప్రస్థానంలో ప్రజల గుండెల్లో నిలిచిపోయిందని అన్నారు. ప్రజలు బుర్జువా రాజకీయ పార్టీల వలలో పడి మోసపోకుండా కష్టాల్లో బాగమయ్యే కమ్యూనిస్ట్ పార్టీని అందరించాలని అన్నారు. పార్టీని నేరేడుగోమ్ము మండలంలో విస్తరించాలని నాయకత్వం అదిశగా పనిచేయాలన్నారు. పార్టీలో రైతులు, మహిళలు,యువత, విద్యార్థులు,కార్మికులను చేపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. నేరేడు గోమ్ము మండలానికి సంభందించిన లిఫ్ట్ లను ప్రభుత్వం త్వరతగతిన పూర్తి చేసి ఈ ప్రాంత రైతాంగానికి సాగు నీరందించాలని అన్నారు. నేరేడుగొమ్ము మండలంలో గిరిజనులు,ఇతర రైతులు ఎన్నో ఏళ్లుగా పోడు భూములు సాగు చేసుకొని జీవనం సాగిస్తున్నారని ప్రభుత్వం పోడు భూముల సమస్యను పరిష్కరించి రైతులకు పట్టాలివ్వాలని కోరారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా తడిసిన దాన్యాన్ని సైతం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం,అధికారులను ఆయన కోరారు. ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు,గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్,ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా,జిల్లా సమితి సభ్యులు దేపా సుదర్శన్ రెడ్డి, యాసాని పాండు రంగా రెడ్డి,సిపిఐ మండలకార్యదర్శి బొమ్ము అచ్చయ్య,సహాయ కూరాకుల రమేష్,శాఖ కార్యదర్శులు బొమ్ము రామాంజనేయులు, మాసమోని బిక్షం,బెజవాడ లక్ష్మయ్య, వెంకటాచారి,తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ ఏసిపి ఎన్.సి రంగస్వామి బదిలీ

### షాద్ నగర్ నూతన ఏసిపిగా లక్ష్మీనారాయణ



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మే 19): రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) ఎన్.సి రంగస్వామి బదిలీ అయ్యారు. అదేవిధంగా రంగస్వామి సార్ స్థానంలో మహబూబ్ నగర్ సిసిఎస్ విభాగం లో డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న ఎస్ లక్ష్మీనారాయణ షాద్ నగర్ లో బాధ్యతలు చేపట్టనున్నారు. రంగస్వామి సార్ ఏసీపీగా దాదాపు రెండు సంవత్సరాలకు పైగా సేవలు అందించారు.

## ఔటర్ రింగ్ రోడ్ పై ఇనుప డివైడర్ కు కారు ఢీ

### వ్యక్తి అక్కడికక్కడే మృతి...



ఆదిభట్ల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మే 19 :అతివేగంగా ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురై వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఇబ్రహీంపట్నం మండలం ఆదిభట్ల మున్సిపాలిటీ బొంగ్లూర్ ఓఆర్ఆర్ ఎగ్జిట్ -12 వద్ద హైదరాబాద్ ఈసీఎల్ నాగారం దత్త కాలనీ కి చెందిన ఎస్ కె. హిలాల్ (33) కారు లో అతి వేగంగా వచ్చి (ఇనుప) డివైడర్ ను ఢీ కొట్టాడు. ఆ ఇనుప డివైడర్ కారు ముందు అద్దంలో నుంచి దూసుకుని వెనుకకు వెళ్లింది. కారులో ప్రయాణిస్తున్న హిలాల్ అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాద సమాచారం తెలుసుకున్న ఆదిభట్ల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహానికి పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని పోలీసులు తెలిపారు.

## ప్రజావాణికి (53) ఫిర్యాదులు




రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మే 19 సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించినప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ 24 , ఇతర శాఖలకు 29, మొత్తం 53 దరఖాస్తులు అందాయి. అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ను వేగవంతం చేయాలని, ఈ నెల 25 లోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.



గ్రామాలలో, మున్సిపాలిటీల పరిధిలో ాగునీటి కొరత ఏర్పడకుండా చూడాలని డీపీఓకు, మున్సిపల్ కమిషనర్లకు, మిషన్ భగీరథ అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ఈ ఆకు రోజూ పిడికెడు తింటే చాలు.. అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు..! తెలిస్తే..



మన చుట్టూ ఉండే పరిసరాల్లో ఎన్నో ఔషధ గుణాలతో కూడిన మొక్కలు, చెట్లు అనేకం ఉన్నాయి. అయితే వాటి ఆరోగ్య ప్రయోజనాలు మాత్రం చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. అలాంటి ఔషధ గుణాలు కలిగిన మొక్కలలో మునగ చెట్టు ఒకటి. మునగ కాయలతో పాటు మునగ ఆకులు కూడా ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వీటిలో ఉన్న యాంటీ



ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ 300 రకాల రోగాలను నయం చేసే అవకాశం ఉందని చెబుతున్నారు. మునగాకులో ఫైబర్, ప్రొటిన్లు సమృద్ధిగా లభిస్తాయి. మునగాకులలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి, వాపులను తగ్గిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇది గుండె జబ్బులను నిరోధించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. మునగాకులలో ఫైబర్, ప్రొటీన్లు సమృద్ధిగా ఉండటంతో జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తాయి. అయితే వీటిని పొడిలా తయారు చేసి, పచ్చడి, పప్పు లేదా సాంబార్, రసం వంటివి చేసుకుని తినవచ్చు. మునగాకులను తినడం వల్ల రక్తంలో షుగర్ స్థాయిలు తగ్గిపోతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఇవి ఒక వరం లాంటి ఆహారంగా మారతాయి. రోజువారీ ఆహారంలో మునగాకులు ఎంతో మేలు చేస్తాయి. మునగాకులను తినడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయి. మునగాకులలో ఉండే సమ్మేళనాలు శరీరంలో వాపులు, నొప్పులను తగ్గిస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్‌తో బాధపడేవారికి ఇది ఎంతో మేలు చేస్తుంది. 100 గ్రాముల మునగాకుల్లో విటమిన్ సి - 18 మిల్లీగ్రాములు, విటమిన్ ఎ - 9100, క్యాల్షియం - 130 మిల్లీగ్రాములు, ప్రోటీన్ 4 గ్రాములు ఉంటాయి. మునగాకులలో విటమిన్ సి, విటమిన్ ఎ కొల్లాజెన్ ఉత్పత్తి చేయడానికి సాయపడతాయి. ఈ కారణంగా చర్మం కాంతివంతంగా కనిపిస్తుంది. ముఖంపై ముడతలు తగ్గి యవ్వనంగా ఉండేలా చేస్తుంది. ఇవి శరీర శక్తి స్థాయిలను పెంచి, అలసట, నీరసం నుంచి ఉపశమనం ఇస్తాయి. ఉదయం మునగాకులు తింటే రోజంతా చురుకుగా ఉండేలా చేస్తాయి.

# రక్తంలో ప్లేట్ లెట్లను పెంచే సహజమైన ఫుడ్ ఇదే!

**డెంగ్యూ వంటి విష జ్వరాలు, పోషకాహార లేమితో రక్తంలో తగ్గిపోయే ప్లేట్ లెట్లు**

**గాయాలు మానడానికి, రక్తం గడ్డకట్టడానికి ప్లేట్ లెట్లు తప్పనిసరి**

**వాటి సంఖ్యను సహజంగానే పెంచేందుకు కొన్ని రకాల ఆహారం తోడ్పడుతుందని చెబుతున్న నిపుణులు**

ఇటీవలి కాలంలో డెంగ్యూ వంటి విష జ్వరాలు పంజా విసురుతున్నాయి. దానితో రక్తంలో ప్లేట్ లెట్ల సంఖ్య తగ్గిపోయి ఆరోగ్యంపై ప్రభావం పడుతోంది. పోషకాహార లేమి కూడా ఈ సమస్యను మరింతగా పెంచుతోంది. శరీరంలో గాయాలు మానడానికి, రక్తం గడ్డకట్టడానికి ప్లేట్ లెట్లు తప్పనిసరి. తగిన సంఖ్యలో ప్లేట్ లెట్లు లేకుంటే... ప్రాణాలకే ప్రమాదం కూడా.



అలాంటి ప్లేట్ లెట్ల సంఖ్యను సహజంగానే పెంచేందుకు కొన్ని రకాల ఆహారం తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. రోజువారీ ఆహారంలో వాటిని చేర్చుకుంటే మంచి ప్రయోజనం ఉంటుందని వివరిస్తున్నారు.

బొప్పాయి పళ్లు, ఆకులు...


గతంలో డెంగ్యూ వ్యాధి తీవ్ర స్థాయిలో పంజా విసిరినప్పుడు... బొప్పాయి ఆకులు, బొప్పాయి పళ్లతో ఉన్న ప్రయోజనంపై వార్తలు వెలువడ్డాయి. చాలా మందిలో ఇవి మంచి ఫలితాన్ని కూడా ఇచ్చాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. బొప్పాయిలో



అధికంగా ఉండే విటమిన్ సి, కొన్ని రకాల ఎంజైమ్ లు రక్తంలో ప్లేట్ లెట్ల సంఖ్య పెరగడానికి తోడ్పడతాయని వివరిస్తున్నారు.

దానిమ్మ పళ్లు...

ఒక రకంగా చెప్పాలంటే దానిమ్మ పండు వరప్రదాయిని అని నిపుణులు చెబుతున్నారు. ఇందులో అధిక స్థాయిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజ లవణాలు శరీరంలో వ్యాధి నిరోధక శక్తి (ఇమ్యూనిటీ)ని బలోపేతం చేస్తాయని వివరిస్తున్నారు. ముఖ్యంగా రక్తంలో ప్లేట్ లెట్ల సంఖ్య పెరగడానికి తోడ్పడతాయని పేర్కొంటున్నారు.



ఆకుకూరలు, ఆకుపచ్చని కూరగాయలు...

పాలకూర, కేల్, బ్రాకొలి వంటి ఆకుకూరలు, కూరగాయల్లో విటమిన్ కె ఎక్కువగా ఉంటుందని... మన శరీరంలో రక్తం గడ్డకట్టేందుకు ఇది కీలకమైనదని నిపుణులు చెబుతున్నారు. వీటిని ఏదో ఒక రకంగా తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే మంచి ప్రయోజనం ఉంటుందని వివరిస్తున్నారు.

గోధుమ గడ్డి...

గోధుమ గడ్డి జ్యూస్ ను తరచూ తీసుకుంటుంటే... శరీరంలో హీమోగ్లోబిన్ వృద్ధి చెందుతుందని, ప్లేట్ లెట్ల సంఖ్య పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

నువ్వుల నూనె...

మన శరీరానికి అత్యంత అవసరమైన ఫ్యాటీ యాసిడ్లు, పోషకాలు నువ్వులలో ఉంటాయని... అవి రక్తంలో ప్లేట్ లెట్ల సంఖ్య పెరిగేందుకు దోహదం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. నువ్వుల నూనెతో వంట చేసుకున్నా... రోజూ ఒక స్పూన్ నేరుగా తీసుకున్నా మంచి ప్రయోజనం ఉంటుందని వివరిస్తున్నారు.

గుమ్మడి పండు...



గుమ్మడి పండ్లలో అధికంగా ఉండే విటమిన్ ఏ, కొన్ని ఎంజైములు మన శరీరంలో ప్లేట్ లెట్ల ఉత్పత్తికి తోడ్పడతాయని నిపుణులు చెబుతున్నారు. అదే సమయంలో ఇమ్యూనిటీని పెంచుతాయని... డెంగ్యూ వంటి వ్యాధులను ఎదుర్కోవడంలో తోడ్పడతాయని వివరిస్తున్నారు.

బీట్ రూట్...

దీనిలో ఐరన్, ఫోలేట్ అధికంగా ఉంటాయని... ఇవి ఎర్ర రక్తకణాలు, ప్లేట్ లెట్ల ఉత్పత్తికి తోడ్పడతాయని నిపుణులు చెబుతున్నారు. జ్యూస్ గా గానీ, సలాడ్ల రూపంలో గానీ బీట్ రూట్ తీసుకుంటే మంచిదని సూచిస్తున్నారు.

క్యారెట్లు...

వీటిలో అధికంగా ఉండే విటమిన్ ఏ, బీటా కెరోటిన్ వంటివి ప్లేట్ లెట్ల ఉత్పత్తికి, ఇమ్యూనిటీ పెరుగుదలకు తోడ్పడతాయని నిపుణులు చెబుతున్నారు. వీటిని కూరల్లో భాగంగా, పచ్చిగా, జ్యూస్ గా... ఇలా ఎలా తీసుకున్నా ప్రయోజనం ఉంటుందని వివరిస్తున్నారు.

సిట్రస్ పళ్లు...

నారింజ, నిమ్మ వంటి సిట్రస్ జాతి పళ్లలో విటమిన్ సి ఎక్కువని... ఇది ఇమ్యూనిటీకి, ప్లేట్ లెట్ల సంఖ్య పెరగడానికి దోహదం చేస్తుందని నిపుణులు వివరిస్తున్నారు.

# లివర్ ను సహజంగా క్లీన్ చేసే ఆహారం ఇదే!

మారిన జీవన శైలితో కాలేయంపై పెరుగుతున్న ఒత్తిడి

దాని పనితీరు దెబ్బతింటే ఎన్నో ఆరోగ్య సమస్యలు

కొన్ని రకాల ఆహారంతో లివర్ పునరుత్తేజం చెందుతుందంటున్న ఆరోగ్య నిపుణులు




మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాల్లో కాలేయం (లివర్) ఒకటి. రక్తంలోని విష పదార్థాలు, వ్యర్థాలను తొలగించడంతోపాటు... మనం తినే ఆహారం సరిగా జీర్ణం కావడానికి కాలేయమే కీలకం. కానీ మన ఆహార అలవాట్లలో మార్పులు, ఆల్కహాల్ వినియోగం, జీవన శైలిలో మార్పుల వల్ల కాలేయంపై ఒత్తిడి పెరుగుతోంది. ఫ్యాటీ లివర్ వంటి సమస్యలు వస్తున్నాయి. అయితే కాలేయానికి తనంతట తాను మరమ్మతు చేసుకునే శక్తి ఉంటుందని... ఇందుకోసం కొన్ని రకాల ఆహార పదార్థాలు తోడ్పడుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఆ ఆహారాన్ని మన రోజువారీ డైట్ లో చేర్చుకుంటే మంచి ఫలితం ఉంటుందని వివరిస్తున్నారు. ఆరోగ్య నిపుణులు చెబుతున్న ఆ ఆహార పదార్థాలు ఏవంటే...

వెల్లుల్లి...

దీనిలో సల్ఫర్ ఆధారిత రసాయన సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. శరీరంలోని విష పదార్థాలను బయటికి పంపేందుకు కాలేయం ఉత్పత్తి చేసే ఎంజైముల తయారీలో ఆ రసాయన సమ్మేళనాలు తోడ్పడుతాయి. ఇక వెల్లుల్లిలోని అల్లిసిన్, సెలీనియం రెండూ కూడా కాలేయాన్ని రక్షిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

బీట్ రూట్...

వీటిలోని బెటాలైన్స్ గా పిలిచే రసాయన సమ్మేళనాలు కాలేయం ఇన్ ఫ్లమేషన్ ను తగ్గిస్తాయని... విష పదార్థాలను బయటికి పంపడంలో తోడుగా నిలుస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. తరచూ బీట్ రూట్ రసం తీసుకోవడం వల్ల కాలేయం పనితీరు మెరుగుపడుతుందని వివరిస్తున్నారు.



గ్రీన్ టీ...

గ్రీన్ టీలో కెటచిన్స్ గా పిలిచే రసాయన సమ్మేళనాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. అవి కాలేయం పనితీరును మెరుగుపర్చి, వ్యాధులు రాకుండా చూస్తాయి. తరచూ గ్రీన్ టీ తీసుకుంటే... లివర్ ఎంజైమ్ ను నియంత్రించి ఆరోగ్యాన్ని ఇస్తుంది.

ఆకుకూరలు, కూరగాయలు...

ముదురు ఆకుపచ్చ రంగులో ఉండే ఆకుకూరలు, కూరగాయల్లో అధికంగా ఉండే క్లోరోఫిల్... లివర్ పనితీరును మెరుగుపరుస్తుంది. రక్తంలోని భార ఖనిజాలు, రసాయనాలు, పురుగు మందుల అవశేషాలను తొలగించడంలో లివర్ కు సాయపడుతుంది.

ఆలివ్ ఆయిల్...

ఆలివ్ ఆయిల్ లో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వు పదార్థాలు... శరీరంలో కొన్నిరకాల విష పదార్థాలను శోషించుకుంటాయి. తద్వారా కాలేయంపై ఒత్తిడిని తగ్గిస్తాయి. ముఖ్యంగా ఎక్స్ ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ ఉపయోగించడం వల్ల లాభం ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

వాల్ నట్స్..

వీటిలో అర్జినైన్ అనే అమైనో ఆమ్లం అధికంగా ఉంటుంది. అది శరీరంలో ఉత్పన్నమయ్యే అమ్మోనియాను తొలగించడంలో కాలేయానికి సాయపడుతుంది. ఇక వాల్ నట్స్ లోని ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, గ్లుటాథియాన్ వంటివి కాలేయం పనితీరును మెరుగుపర్చి వ్యాధులు రాకుండా చూస్తాయి. ఇక పసుపులోని కర్క్యుమిన్ అద్భుతమైన యాంటీ ఆక్సిడెంట్ గా పనిచేస్తూ.. కాలేయం దెబ్బతినకుండా కాపాడుతుంది. నారింజ, నిమ్మ వంటి సిట్రస్ పండ్లలో అధికంగా ఉండే 'విటమిన్ సీ' తోనూ శరీరంలో విష పదార్థాలు తొలగిపోయి... కాలేయం ఆరోగ్యానికి తోడ్పడుతుంది. యాపిల్స్ లో ఉండే పెక్టిన్ అనే ఫైబర్ శరీరంలో విష పదార్థాలను తొలగించి, కాలేయానికి తోడ్పడుతుంది.

## రోజూ పొద్దున్నే నెయ్యిని ఇలా తీసుకుంటే ఊహించని లాభాలు.. వెంటనే అలవాటు చేసుకోండి..



నెయ్యిలోని ఔషధ గుణాలు శరీరానికి చాలా మేలు చేస్తాయి. మన ఆరోగ్యానికి అవసరమైన విటమిన్ ఎ, విటమిన్ ఇ, విటమిన్ కె వంటి ప్రోటీన్స్, కొవ్వుని కరిగించే విటమిన్స్ పుష్కలంగా ఉన్నాయి. నెయ్యి వల్ల శరీరానికి ఎన్నో లాభాలు ఉన్నాయి. అయితే, నెయ్యి కలిపిన నీళ్లను రోజూ ఉదయం తీసుకోవడం వల్ల జీర్ణశక్తి మెరుగు పడటమే కాకుండా కడుపుబ్బరం, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు దూరం అవుతాయి. మరిన్ని లాభాలు ఇక్కడ తెలుసుకుందాం.. ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటిలో 2 టేబుల్ స్పూన్ల నెయ్యి కలిపి తాగడం వల్ల శరీరంలోని రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంతోపాటు అనేక రకాల ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. గోరువెచ్చని నీటిలో నెయ్యి కలిపి తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్స్



తొలగిపోతాయి. ఎముకలు ధృడంగా తయారవుతాయి. నెయ్యిలో బ్యూటిరిక్ ఆమ్లము ఉంటుంది. దీని కారణంగా రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అందుకే రోజు ఉదయం నెయ్యి కలిపిన నీళ్లను తీసుకోవడం మంచిది. మెరిసే చర్మం కావాలని ప్రతీ ఒక్కరికి ఉంటుంది. చర్మం పొడిబారకుండా ఎల్లప్పుడూ తేమగా ఉండాలంటే నెయ్యి కలిపిన నీళ్లను తీసుకోవాలి. దీనివల్ల శరీరంలోని చెడు పదార్థాలు బయటకు పోయి చర్మానికి కావలసిన మెరుపు వస్తుంది. నెయ్యిని తీసుకుంటే ఎముకల బలం పెరుగుతుంది. దృష్టి సమస్యలు దూరమవుతాయి. ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. జీవక్రియ ప్రక్రియ పెరుగుతుంది. నెయ్యిలో బ్యూట్రిక్ యాసిడ్ కూడా ఉంటుంది. ఇది శరీరంలో మంటను తగ్గిస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థని ఆరోగ్యంగా ఉంచుతుంది. ప్రేగు వాపుని తగ్గిస్తుంది. ఎముకల కీళ్ళకు బలాన్ని అందించడంలో నెయ్యి బాగా సాయపడుతుంది. గోరువెచ్చని నీటిలో నెయ్యి కలుపుకుని తాగడం వల్ల ఎముకలు ధృఢంగా ఉండి అనవసర నొప్పులు తగ్గిపోతాయి.

## వెయిట్ లాస్ చేసే హెల్దీ బ్రేక్ ఫాస్ట్.. టేస్ట్ అదుర్స్ అంతే!



ప్రస్తుత కాలంలో ఎంతో మంది ఇబ్బంది పడే సమస్యల్లో అధిక బరువు, ఊబకాయం కూడా ఒకటి. వీటి కారణంగా ఇతర అనారోగ్య సమస్యలు కూడా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. బరువును తగ్గించుకునేందుకు డైట్ కూడా మెయిన్ టైన్ చేస్తూ ఉండాలి. రోజూ తినే వాటిని తినీ తినీ బోర్ కొడుతుంది. టేస్టీగా, వెరైటీగా తినాలని మనసు చెబుతూ ఉంటుంది. అలాంటి వారు ఈ హెల్దీ బ్రేక్ ఫాస్ట్ ఖచ్చితంగా ట్రై చేయవచ్చు. ఇది రుచిగా ఉండటమే కాకుండా.. కొద్దిగా తిన్నా కడుపును నిండుగా ఉంచుతుంది. కాబట్టి ఎక్కువగా కూడా తీసుకోలేరు. ఆరోగ్యానికి మంచి చేసే పదార్థాలే ఎక్కువ. అది కూడా చియా సీడ్స్‌తో.. ఇవి హెల్త్‌కి చేసే మేలు అంతా ఇంతా కాదు. ఇది చాలా సింపుల్‌గా కూడా అయిపోతుంది. పెద్దగా హైరానా పడాల్సిన పని లేదు. మరి చియా సీడ్స్‌తో హెల్దీ బ్రేక్ ఫాస్ట్ ఎలా తయారు చేస్తారు? ఇందుకు కావాల్సిన పదార్థాలు ఏంటో ఇప్పుడు చూద్దాం.

చియాసీడ్స్‌తో హెల్దీ బ్రేక్ ఫాస్ట్: చియా సీడ్స్, బాదం పాలు లేదా పాలు, కొద్దిగా వెన్నిలా క్రీమ్, తేనె, బనానా లేదా స్ట్రాబెర్రీలు, యాపిల్, దానిమ్మ ఇలా ఏదైనా తీసుకోవచ్చు.

చియాసీడ్స్‌తో హెల్దీ బ్రేక్ ఫాస్ట్: ముందుగా చియా సీడ్స్‌ని ఓ పది నిమిషాల పాటు నీటిలో నానబెట్టాలి. ఇప్పుడు వీటిని ఒక గాజు గ్లాస్ లేదా గాజు గిన్నెలోకి తీసుకోవాలి. ఇందులో బాదం మిల్క్ లేదంటే సాధారణ కాచిన పాలను అయినా తీసనుకోవచ్చు. ఆ తర్వాత ఫ్లేవర్ కోసం వెన్నిలా క్రీమ్ యాడ్ చేస్తారు. ఇందులో మీకు నచ్చిన ఫ్లేవర్ యాడ్ చేసుకోవచ్చు. అలాగే తేనె కూడా ఒక స్పూన్ కలపాలి. ఇది కూడా ఆప్షనల్. కావాలంటే వేసుకోవచ్చు. ఇప్పుడు ఇవన్నీ బాగా మిక్స్ చేసుకోవాలి. ఉదయాన్నే చేసుకుంటే ఓ అరగంట పాటు ఫ్రిజ్‌లో ఉంచండి. రాత్రి పూట రెడీ చేసుకుంటే.. ఉదయాన్నే తినేయవచ్చు. ఇక మీరు తినే ముందు బనానా లేదా స్ట్రాబెర్రీలు, యాపిల్, దానిమ్మ ఇలా ఏదైనా మీకు నచ్చి పండ్ల ముక్కలను కట్ చేసి వేసుకోవచ్చు. మీకు కావాలంటే నానబెట్టిన డ్రై నట్స్ పై నుంచి వేసి గార్నిష్ చేసుకోవచ్చు. అంతే ఎంతో రుచిగా ఉండే హెల్దీ బ్రేక్ ఫాస్ట్ సిద్ధం. దీన్ని మీరు డిన్నర్ లేదా స్నాక్‌లా కూడా తీసుకోవచ్చు. మంచి పోషకాలు అన్నీ శరీరానికి అందుతాయి.

# రోజూ పొద్దునే కాసిన్ని తులసి ఆకులు తింటే ఏమవుతుందో తెలుసా?

మనం ఎంతో పవిత్రంగా భావించే మొక్క తులసి

అందులో ఎన్నో రకాల ఔషధ గుణాలు ఉన్నాయని చెబుతున్న నిపుణులు

నేరుగా నమిలిగానీ, టీ రూపంలోగానీ తీసుకుంటే మేలని సూచనలు

భారత సమాజంలో తులసి మొక్కలకు ఎంతో ప్రాధాన్యముంది. మనం ఎంతో పవిత్రంగా భావించి, ఇళ్ల ముందు పెంచే తులసి మొక్కల్లో ఎన్నో అద్భుత ఔషధ గుణాలు ఉన్నాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. తులసిలో ఉండే పదార్థాలు మనకు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వడంతోపాటు వ్యాధులను దూరం పెడతాయని స్పష్టం చేస్తున్నారు. తులసి ఆకులను నేరుగా నమిలి తినడంగానీ, ఎండబెట్టి పొడి చేసి టీ రూపంలో తీసుకోవడంగానీ చేయవచ్చని చెబుతున్నారు. రోజూ పొద్దున్నే కొన్ని తులసి ఆకులు తీసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని వివరిస్తున్నారు.

### రోగ నిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది

రోజూ పొద్దున్నే కొన్ని తులసి ఆకులను తీసుకోవడం వల్ల అందులోని యాంటీ ఆక్సిడెంట్లు, ఎసెన్షియల్ ఆయిల్స్ శరీరానికి అందుతాయి. అవి శరీరంలో రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. బ్యాక్టీరియా, వైరస్ లతో పోరాడే శక్తిని ఇస్తాయి.

### కాలేయాన్ని శుభ్రపరుస్తుంది

తులసిలో ఉండే కొన్ని రసాయన పదార్థాలు శరీరం నుంచి విష పదార్థాలు, వ్యర్థాలు బయటికి వెళ్లిపోయేందుకు తోడ్పడుతాయి. ముఖ్యంగా కాలేయాన్ని శుభ్రం చేస్తాయి. రోజూ పరగడపున తులసి



ఆకులు తీసుకుంటే.. కాలేయం పనితీరు అద్భుతంగా మెరుగుపడుతుంది.

### ఒత్తిడి, యాంగ్జైటీని తగ్గిస్తుంది..

తులసిలోని 'అడాప్టోజెనిక్ కాంపౌండ్స్'గా పిలిచే రసాయన సమ్మేళనాలు ఉంటాయి. అవి శరీరంలో ఒత్తిడిని తగ్గించి, యాంగ్జైటీని దూరం చేస్తాయి. పొద్దున్నే తులసిని తీసుకోవడం వల్ల మనలో మానసిక ఒత్తిడికి కారణమయ్యే కార్టిసాల్ హార్మోన్ ఉత్పత్తి తగ్గిపోతుంది. ప్రశాంతంగా ఉన్న భావన వస్తుంది.

### జీర్ణ వ్యవస్థకు ఎంతో మేలు

తులసి మన శరీరంలో జీర్ణక్రియకు తోడ్పడే ఎంజైముల విడుదలను ప్రేరేపిస్తుంది. దీనిద్వారా ఆహారం బాగా జీర్ణమై, పోషకాలు శరీరానికి అందుతాయి. గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలు తగ్గుతాయి.

### శ్వాస వ్యవస్థను మెరుగుపరుస్తుంది

తులసిలోని యాంటీ ఇన్ ఫ్లమేటరీ లక్షణాలు శ్వాస వ్యవస్థలో సమస్యలను దూరం చేస్తుంది. దగ్గు, ఆస్తమా, సైనస్, జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.

### రక్తంలో షుగర్ లెవల్స్ నియంత్రిస్తుంది



రోజూ ఉదయమే తులసి ఆకులను తీసుకోవడం వల్ల శరీరంలో ఇన్సూలిన్ సెన్సిటివిటీ పెరుగుతుంది. దీనితో రక్తంలో చక్కెర స్థాయులు నియంత్రణలో ఉంటాయి. మధుమేహం ఉన్నవారికి దీనివల్ల మరింత ఎక్కువ ప్రయోజనం ఉంటుంది.

### గుండె ఆరోగ్యానికి ఎంతో మంచిది

శరీరంలో కొలెస్ట్రాల్, షుగర్ స్థాయులను నియంత్రించడం, రక్తపోటు తగ్గేందుకు తోడ్పడటం ద్వారా తులసి మన గుండె ఆరోగ్యానికి ఎంతో తోడ్పడుతుంది.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com

సంపాదకీయం

# ముక్కలు కానున్న పాకిస్థాన్!

## (విశ్లేషణ)

భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో బెంబేలెత్తిపోతున్న పాకిస్తాన్‌కు నైరుతి ప్రాంతంలో బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ(బిఎల్ఎ) నుంచి కొత్త చిక్కులు వచ్చిపడుతున్నాయి. గత కొన్నేళ్లుగా స్వయంపాలన కోసం పోరాడుతున్న బలూచిస్థాన్ తిరుగుబాటుదారులు అదను చూసి మరీ పాక్ సైన్యంపై దాడులను ఉధృతం చేస్తున్నారు. తాడోపేడో తేల్చుకోవడానికి ఇదే తగిన సమయమని భావించినవారు మరో అడుగు ముందుకువేసి తమ ప్రాంతాన్ని బలూచిస్థాన్ రిపబ్లిక్‌గా ప్రకటించుకున్నారు. పోరాటయోధుడు మిర్ యార్ బలూచ్ నేతృత్వంలో బలూచిస్థాన్ నేతలు ఈ నెల 9న పాకిస్తాన్ నుంచి స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్నారు. అంతేకాకుండా పాక్‌పై భారత్ చేస్తున్న దాడులకు సంపూర్ణ మద్దతు ప్రకటించడంతో పాటుగా ఆ పోరాటానికి అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. మరో వైపు బలూచిస్థాన్ రిపబ్లిక్‌ను స్వతంత్ర దేశంగా గుర్తించాలని, తమ దేశాల్లో బలూచిస్థాన్ దౌత్య కార్యాలయాలను ఏర్పాటు చేసుకోవడానికి అనుమతించాలని ఐక్యరాజ్యసమితితో పాటుగా అన్ని ప్రపంచ దేశాలకు వారు విజ్ఞప్తి చేశారు కూడా. చూడడానికి ఇది ఓ మామూలు ప్రకటనగా కనిపిస్తున్నప్పటికీ దీని ప్రభావం పాకిస్తాన్ సుస్థిరతపైనా, అలాగే దక్షిణాసియా భౌగోళిక పరిస్థితులపైనా తీవ్ర ప్రభావం చూపించనుంది. ఎందుకంటే భౌగోళికంగా పాకిస్తాన్‌లో అతిపెద్ద ప్రావియన్స్ అయిన బలూచిస్థాన్ గత కొన్ని దశాబ్దాలుగా అశాంతికి నిలయంగా కొనసాగుతోంది. పాకిస్తాన్ ఫెడరల్ ప్రభుత్వం తమ వనరులను దోచుకుంటూ తమ ప్రాంత అభివృద్ధిని పట్టించుకోవడం లేదని, ఇక్కడి ప్రజలను నిరుపేదలుగా మారుస్తోందని స్థానికులు చాలా కాలంగా ఆరోపిస్తున్నారు. అందుకే తమకు స్వయం పాలనాధికారం కావాలంటూ అక్కడి వారు పోరాటం చేస్తున్నారు. అంతేకాదు ఆ ప్రాంతంలో బలవంతపు కిడ్నాప్‌లు, చట్ట వ్యతిరేక హత్యలు లాంటివి ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో పెచ్చుమీరిపోయాయని అంతర్జాతీయ మానవ హక్కుల సంఘాల నివేదికలు చెబుతున్నాయి. వీటన్నిటినీ భరించలేని తిరుగుబాటుదారులు బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బిఎల్ఎ) పేరిట గత కొంత కాలంగా పాకిస్తాన్ సైన్యమే లక్షంగా దాడులు కొనసాగిస్తున్నారు. వీలు చిక్కినప్పుడల్లా పెద్ద సంఖ్యలో పాక్ సైనికులను మట్టుబెడుతూ పాక్ ఫెడరల్ ప్రభుత్వానికి పక్కలో బల్లెంలా తయారయ్యారు. గత మార్చిలో క్వెట్టానుంచి పెషావర్‌కు 400 మంది ప్రయాణికులతో వెళ్తున్న రైలును బిఎల్ఎ తిరుగుబాటుదారులు హైజాక్ చేయడం వారి ఉద్యమంలో ఓ మైలురాయిగా నిలిచిపోయింది. ప్రయాణికులను విడిపించడానికి పాక్ సైన్యం బ్రహ్మప్రయత్నమే చేయాల్సి వచ్చింది. పాక్ ప్రభుత్వం నిషేధిత ఉగ్రవాద సంస్థగా ముద్రవేసిన బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ పాకిస్తాన్‌లోని బలూచీ గిరిజన జాతుల విమోచన కోసం పోరాడుతోంది. పాకిస్తాన్‌లోని సింధీలు, పంజాబీలు నివసించే ప్రాంతాలు కొంత మేరకు అభివృద్ధి చెందినప్పటికీ వైశాల్యపరంగా దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన బలూచీస్థాన్ మాత్రం ఇప్పటికీ అత్యంత వెనుకబడిన ప్రాంతంగానే ఉంది. రాష్ట్రంలో అపారంగాఉన్న అరుదైన ఖనిజాలు, చమురు, సహజ వాయు నిక్షేపాలు లాంటి వాటిని తరలించుకుపోతున్న ఇస్లామాబాద్ ప్రభుత్వం ఈ ప్రాంత అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోవడం లేదనే అసంతృప్తి స్థానిక ప్రజల్లో చాలా కాలంగా గూడుకట్టుకుని ఉంది. దీంతో ఈ ప్రాంతంలో చాలా కాలంగా తిరుగుబాటు ఉద్యమాలు బలపడ్డాయి. 2007లో బాలాచ్ మర్రి నాయకత్వంలో ఏర్పడిన బలూచీస్థాన్ లిబరేషన్ ఆర్మీ ఇటీవలి కాలంలో బలమైన సంస్థగా ఎదిగింది. ఇటీవలి కాలంలో బిఎల్ఎ 70కి పైగా ప్రధాన దాడులు జరిపినట్లు అంచనా. తాజాగా ఓ వైపు ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు కొనసాగిస్తున్న తరుణంలో పలు తిరుగుబాటు గ్రూపులు మూకుమ్మడిగా పాక్ సైన్యంపై పెద్ద ఎత్తున దాడి చేసి 16 మంది సైనికులను హతమార్చాయి. బలూచిస్థాన్‌లోని ప్రధాన నగరమైన క్వెట్టా ఇప్పుడు తిరుగుబాటుదారుల అధీనంలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే బిఎల్ఎ పాకిస్థాన్ నుంచి విడిపోయి కొత్త దేశాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు చేసిన ప్రకటన సంచలనం సృష్టిస్తోంది. తమకు మద్దతు ఇవ్వాల్సిందిగా ఆ సంస్థ కోరడం భారత ప్రభుత్వానికి కొంత సంకట పరిస్థితిని తెచ్చిపెట్టిందనే చెప్పాలి. ప్రత్యేక బలూచిస్థాన్ ఏర్పాటు డిమాండ్‌ను సమర్థించినట్లయితే దౌత్యపరంగా అది పాక్‌ను మరింతగా బలహీనపరిచినట్లవుతుంది. కానీ ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగిపోవడానికి కారణమవుతుంది. అందుకే ఈ విషయంలో భారత్ మౌనంగా ఉండడం మంచి వ్యూహమేనని చెప్పాలి. మరో వైపు చైనా వేల కోట్ల డాలర్ల పెట్టుబడులు పెడుతున్న గ్వాడార్ పోర్టు, చైనాపాక్ ఆర్థిక కారిడార్ (సిపిఇసి) బలూచిస్థాన్ ప్రాంతంలోనే ఉన్నాయి. అయితే స్వతంత్ర బలూచిస్థాన్‌ను ఏర్పాటు చేసుకుంటున్నట్లుగా తిరుగుబాటుదారులు చేసిన ప్రకటనకు ప్రపంచ దేశాల నుంచి ప్రస్తుతానికి ఎలాంటి మద్దతూ లభించకపోయినప్పటికీ తమ ఉద్యమం ఆగిపోదని, మరింత బలపడుతుందనే సందేశాన్ని మాత్రం అది ఇచ్చింది. ఒకవేళ భారతదేశం డిమాండ్ చేస్తున్నట్లుగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి అప్పగించడంతోపాటుగా అటు బలూచిస్థాన్‌ను కూడా కోల్పోవలసి వచ్చినట్లయితే పాక్ ముక్కలయినట్లేనని చెప్పాలి. తమ హక్కులకోసం బలూచీలు చేస్తున్న పోరాటం న్యాయమైనదే అయినప్పటికీ వారు ఎంచుకున్న మార్గం అంత సులువైనది, ఇప్పటికిప్పుడు నెరవేరేది మాత్రం కాదనేది రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం. ఒకవేళ తిరుగుబాటుదారులు తమ పోరాటంలో విజయం సాధించడమే జరిగితే దక్షిణాసియా భౌగోళిక స్వరూపమే మారిపోవడం ఖాయం.

# పాక్ బండారం బయటపెట్టేందుకు కేంద్రం ప్లాన్..
# ప్రతినిధుల బృందంలో అసద్, శశిథరూర్‌కు చోటు!

భారత్- పాక్ ఉద్రిక్తతల సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ సమర్థంగా వ్యవహరించారంటూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, పార్లమెంటు సభ్యులు శశిథరూర్ ప్రశంసించారు. ఉగ్రవాదం విషయంలో దాయాది దేశానికి స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారన్నారు. సొంత పార్టీలోనే శశిథరూర్ వ్యవహార శైలిపై అసంతృప్తి వ్యక్తమైంది. శశిథరూర్ లక్ష్మణ రేఖ దాటారని పార్టీ నేతలు చెప్పుకొచ్చారు. గత కొన్నేళ్లుగా శశిథరూర్‌కు, కాంగ్రెస్ అగ్రనాయకత్వానికి మధ్య దూరం పెరిగిందనే మాట వినిపిస్తోంది. అయితే తాజాగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కేరళ కాంగ్రెస్ నేతలు సమర్థించారు. యూరప్, మధ్యప్రాచ్యంతో సహా ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదానికి పాకిస్తాన్ కొనసాగుతున్న మద్దతును బహిర్గతం చేసే లక్ష్యంతో ఏర్పాటు చేసిన భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందంలో పార్టీ సీనియర్ నాయకుడు శశి థరూర్ భాగం కానున్నారనే వార్తలను కేరళ కాంగ్రెస్ శుక్రవారం స్వాగతించింది. ఈ పరిణామాలపై స్పందిస్తూ, కేరళ కాంగ్రెస్ %శ% లో పోస్ట్ చేసింది. దేశానికి ప్రపంచ స్థాయిలో విశ్వసనీయ ప్రతినిధి అవసరమని పేర్కొంది. "ప్రధానమంత్రి మోదీ, ఆయన విదేశాంగ మంత్రి అంతర్జాతీయంగా విశ్వసనీయతను కోల్పోయిన సమయంలో, దేశానికి గౌరవం ఇచ్చే స్వరం అవసరం. అందుకే బీజేపీలోని ప్రతిభ శూన్యతను గుర్తించి, దేశానికి ప్రాతినిధ్యం వహించడానికి కాంగ్రెస్ నాయకుడిని ఎంచుకున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాము" అని పోస్ట్ చేసింది. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్ తర్వాత , ఉగ్రవాదంలో పాకిస్తాన్ పాత్రను ఎత్తిచూపడానికి ప్రభుత్వం ఒక ప్రధాన దౌత్య కార్యక్రమాన్ని ప్రారంభిస్తోంది. ప్రపంచ దేశాలకు దుష్ట పాకిస్థాన్ ద్వంద నీతి ఎండ కట్టేందుకు భారత్ ప్లాన్ చేస్తోంది. ఇందులో భాగంగా భారత్ తరుపున ప్రతినిధుల బృందాన్ని అయా దేశాలకు పంపించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రణాళికలో భాగంగా దాదాపు 40 మంది ఎంపీలు పాల్గొంటారు. వారిని ఏడు ప్రాంతీయ గ్రూపులుగా విభజించనున్నారు. ప్రతి గ్రూపులో 7%-%8 మంది సభ్యులు ఉంటారు. మే 22%-%23 తేదీల నుండి ప్రారంభమయ్యే 10 రోజుల వ్యవధిలో నాలుగు నుండి ఐదు దేశాలను సందర్శిస్తారని భావిస్తున్నారు. ఒక భారత విదేశాంగ వ్యవహారాల శాఖ అధికారి కూడా ప్రతినిధులతో కలిసి ప్రయాణించనున్నారు. ఈ బృందంలో కాంగ్రెస్ ఎంపీలు శశి థరూర్, మనీష్ తివారీ, సల్మాన్ ఖుర్షీద్, అమర్ సింగ్‌లను సంప్రదించామని, వారు పాల్గొంటారని పిటిఐ పేర్కొంది. ప్రతినిధి బృందంలోని ఇతర సభ్యులలో బీజేపీ, టీఎంసీ, డీఎంకే, ఎన్‌సీపీ (ఎస్పీ), జేడీయూ, బీజేడీ, సీపీఐ (ఎం), ఏఐఎంఐఎం నాయకులు కూడా ఉన్నారు. బీజేపీ నుంచి అనురాగ్ ఠాకూర్, అపరాజిత సారంగి చేరాలని భావిస్తున్నారు. సుదీప్ బంద్యోపాధ్యాయ (టీఎంసీ), సంజయ్ ఝా




(జేడీయూ), సస్మిత్ పాత్ర (బిజెడి), సుప్రియా సూలే (ఎన్‌సిపి-ఎస్‌పి), కనిమొళి (డిఎంకె), జాన్ బ్రిట్టాస్ (సిపిఐ-ఎం), అసదుద్దీన్ ఒవైసీ (ఎఐఎంఐఎం) వంటి ఇతర ఎంపీలను పరిశీలిస్తున్నారు. సంప్రదించిన పార్టీలలో ఒకదానికి చెందిన ఒక నాయకుడు పిటిఐకి మాట్లాడుతూ, మే 22 నాటికి విదేశీ మిషన్‌కు సిద్ధంగా ఉండాలని వారికి సూచించినట్లు సమాచారం. ప్రయాణ ప్రణాళికలతో సహా తుది వివరాలను %వీజూా% త్వరలో పంచుకుంటుందని చెప్పారు. ప్రభుత్వం ఇంకా అధికారిక ప్రకటన చేయనప్పటికీ, కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు పార్టీ నాయకత్వంతో ఈ ప్రణాళిక గురించి చర్చించారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ పిటిఐతో చెప్పారు. పాకిస్తాన్‌పై వచ్చిన ఆరోపణలకు మద్దతుగా విదేశాంగ మంత్రిత్వ శాఖ, హోం, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలతో సమన్వయంతో ప్రస్తుతం వాస్తవ పత్రాలు, కేసు ఆధారాలను ప్రపంచ దేశాలకు వివరించనున్నారు. విదేశాలకు 7 ఆల్ పార్టీ ఎంపీల బృందాలను పంపించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. మే 22, 23 తేదీల్లో ప్రపంచ దేశాలకు వేర్వేరు బృందాలు వెళ్లనున్నాయి. ఇదులో భాగంగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ నేతృత్వంలో బృందం అమెరికాకు వెళ్లనుంది. అలాగే తూర్పు ఐరోపా దేశాలకు బైజయంత్ పాండా నేతృత్వంలోని బృందం పర్యటించనుంది. డీఎంకే ఎంపీ కనిమొళి నేతృత్వంలోని బృందం రష్యాకు, ఆగ్నేయాసియాకు వెళ్లే బృందానికి సంజయ్ ఝా నేతృత్వం వహించనున్నారు. ఇక, మిడిల్ ఈస్ట్ దేశాలకు రవిశంకర్ ప్రసాద్ నేతృత్వంలో బృందాలు వెళ్తాయి. పశ్చిమాసియా దేశాలకు సుప్రియా సూలే నాయకత్వం వహించనున్నారు. ఆఫ్రికన్ దేశాలకు శ్రీకాంత్ షిండే నేతృత్వం వహిస్తారని కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా పాక్ ఉగ్రవాదం, దుశ్చర్యలను ఎండగట్టనున్నాయి భారత్ బృందాలు.

# డోనాల్డ్ ట్రంప్ సర్కార్ మరో సంచలన నిర్ణయం..
# సామాన్య భారతీయుల జేబుకు చిల్లు!

మీరు అమెరికాలో నివసిస్తూ భారతదేశంలోని మీ కుటుంబానికి డబ్బు పంపుతుంటే, ఈ వార్త మిమ్మల్ని దిగ్భ్రాంతికి గురిచేయవచ్చు! NRIలకు అమెరికా మరో బిగ్ షాక్ ఇవ్వబోతుంది. అమెరికా పార్లమెంటులో కొత్త బిల్లు ప్రవేశపెట్టేందుకు సన్నద్ధమవుతోంది డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం. రిపబ్లిక్ పార్టీ కొత్తగా ఒక పన్ను చట్టాన్ని తీసుకురావాలని చూస్తోంది. ఇదే జరిగితే అమెరికాలోని లక్షలాది మంది భారతీయులకు పెద్ద ఎదురుదెబ్బ. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'ది వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్' పేరుతో కొత్త పన్ను చట్టాన్ని తీసుకురావాలని భావిస్తున్నారు. అమెరికాలో ఉన్న విదేశీయులు, ముఖ్యంగా భారతీయులు పంపే నగదు బదిలీలపై 5 శాతం పన్ను విధించాలని ఆయన సూచించారు. ఈ కొత్త రెమిటెన్స్ పన్ను ప్రతిపాదన ప్రస్తుతం అమెరికా ప్రతినిధుల సభలో బిల్లుగా ప్రవేశపెడతారు. ఇది అమల్లోకి వస్తే, అమెరికాలో పనిచేస్తున్న %ఎ%-1బీ వీసాదారులు, గ్రీన్ కార్డు కలిగినవారు, NRI లు తాము పంపే డబ్బుపై 5 శాతం అదనపు భారం మోపాల్సి వస్తుంది. రియల్ ఎస్టేట్, విద్య, వైద్య ఖర్చుల కోసం తమ దేశానికి డబ్బు పంపే NRI లపై భారీగా భారం పడనుంది. అమెరికాలో ఉన్న భారతీయులు.. స్వదేశంలో ఉన్న తమ వారికి 11వందల 60 డాలర్లు అనగా దాదాపు రూ.లక్ష పంపిస్తే, అందులో ఐదు శాతం.. రూ.5వేలను పన్నుగా చెల్లించాలి. హెచ్-1బీ, ఎఫ్-1 లేదా జే-1 వీసాదారులు, గ్రీన్ కార్డుదారులు, తగిన గుర్తింపు పత్రాలు లేనివారు నగదు బదిలీలు చేసినప్పుడు ఈ పన్ను చెల్లించాల్సిందే..! అమెరికా పార్లమెంటులో సమర్పించబోయే ఈ కొత్త బిల్లు 389 పేజీల పొడవు ఉంది. పేజీ నంబర్ 327లో ఒక లైన్ రాసి ఉంది. అమెరికా పౌరుడు కాకపోతే, %ఖూ% వెలుపలకు పంపిన డబ్బుపై 5 శాతం పన్ను విధించడం జరుగుతుంది. ప్రపంచ బ్యాంకు తాజా నివేదిక ప్రకారం, రెమిటెన్స్ రూపంలో అత్యధికంగా ఆదాయం పొందే దేశంగా భారత్ 2008 నుంచి మొదటిస్థానంలో కొనసాగుతోంది. ప్రస్తుత ఏడాది ప్రపంచ మొత్తం రెమిటెన్స్‌లలో 14 శాతం భారత్‌కు వచ్చిందని అంచనా. అమెరికా ప్రభుత్వ నిర్ణయం, లక్షలాది మంది భారతీయ ప్రవాసులకు ఆర్థికంగా కొత్త భారంగా మారే అవకాశముంది. ఇది %చీ=×%లపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. అమెరికాలో దాదాపు 45



లక్షల మంది భారతీయులు నివసిస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది %ఎ-1బీ% లేదా %ూ%-1 వీసాపై, గ్రీన్ కార్డ్ హోల్డర్లు ఉన్నారు. ఈ వ్యక్తులు ప్రతి నెలా ఇంటికి డబ్బు పంపుతారు. కొన్నిసార్లు వారి తల్లిదండ్రుల మందుల కోసం, కొన్నిసార్లు వారి సోదరి, సోదరుల చదువు కోసం, కొన్నిసార్లు ఎవరికైనా వివాహానికి సహాయం చేయడానికి.. ఇలా పంపించే వాటన్నింటిపై ట్రంప్ ప్రభుత్వం పన్ను విధించబోతోంది. 2023-24 సంవత్సరంలో, భారతదేశం అమెరికా నుండి 32 బిలియన్ డాలర్ల రెమిటెన్స్‌ను అందుకుంది. దీనిపై మనం 5% పన్ను విధిస్తే, భారతీయులు ఏటా దాదాపు 1.6 బిలియన్ డాలర్ల అదనపు భారాన్ని మోయవలసి ఉంటుంది. అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే, మీరు రూ. 5,000 లేదా రూ. 5 లక్షలు పంపినా, ప్రతి బదిలీపై ఈ పన్ను విధించడం జరుగుతుంది. మే 26 నాటికి అమెరికా ప్రతినిధుల సభలో బిల్లు ఆమోదం పొందేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. జూలై 4 (అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం) నాటికి దీనిని చట్టంగా మార్చడానికి ప్రయత్నాలు జరుగుతాయి. అంటే, అది ఆమోదం పొందితే, జూలై నుండే డబ్బు పంపడంపై 5% పన్ను ప్రారంభమవుతుంది.

# భారత్-పాక్ వివాదంలో దూరాలని
# చూస్తున్న ట్రంప్‌నకు ఇజ్రాయెల్ స్ట్రాంగ్ వార్నింగ్!

మొన్నటిదాకా భారత్-పాక్ గొడవతో తమకేమీ సంబంధం లేదన్న అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్, కాల్పుల విరమణ కాగానే, మాటమార్చారు. ఇదంతా తనవల్లే అంటున్నారు. ట్రంప్ వ్యాఖ్యలను భారత్ ఖండించినా, ఆయన వైఖరిలో మాత్రం మార్పు రాలేదు. క్రెడిట్ కోసం తెగ ఆరాటపడుతున్నారు. ఇటీవల సౌదీలోని రియాద్‌లో జరిగిన ఇన్వెస్ట్‌మెంట్ ఫోరమ్‌లోనూ ట్రంప్ ఇలాగే మాట్లాడారు. భారత్-పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ తర్వాత, ట్రంప్ ప్రతిచోటా దాని క్రెడిట్ తీసుకుంటున్నారు. తన సౌదీ పర్యటన సమయంలో తన ప్రసంగంలో తనను తాను ప్రశంసించుకున్నాడు. భారత్-పాకిస్తాన్ శాంతికి ఘనతను తీసుకున్నాడు. అంతే కాదు, కాశ్మీర్ సమస్యను పరిష్కరిస్తానని కూడా ట్రంప్ అన్నారు. ఆ తరువాత అతనికి భారత ప్రభుత్వం నుండి తగిన సమాధానం వచ్చింది. అయితే తాజాగా ట్రంప్ తీరుపై అమెరికాకు అత్యంత సన్నిహిత మిత్రుడు ఇజ్రాయెల్ తిరస్కరిస్తోంది. ట్రంప్ శాంతికర్తగా ఉండటానికి ఆసక్తిగా ఉన్నారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం, హౌతీలు-సిరియా, భారత్-పాకిస్తాన్‌లో శాంతి కోసం అనేక ఒప్పందాలు, చర్చలు జరుగుతున్నాయి. హమాస్-ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ తీసుకురావడానికి ఆయన హమాస్‌తో ప్రత్యక్ష చర్చలు కూడా ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే ట్రంప్ తీరుపై ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికాకు స్పష్టమైన సందేశం ఇచ్చారు. కాల్పుల విరమణకు మధ్యవర్తిత్వం వహించడానికి అమెరికా నిరంతర ప్రయత్నాల తర్వాత, ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు గాజాలో ఇజ్రాయెల్ తన యుద్ధాన్ని ఆపడానికి "ఎటువంటి మార్గం" లేదని అన్నారు. బందీలను విడుదల చేయడానికి ఒప్పందం కుదిరినప్పటికీ, హమాస్ అంతమయ్యే వరకు తన ప్రచారం కొనసాగుతుందని ఆయన అన్నారు.ట్రంప్ మధ్యప్రాచ్యానికి వచ్చిన రోజున గాజాలోని రెండు ఆసుపత్రులపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. ఇందులో కనీసం ఎనిమిది మంది మరణించారు. డజన్ల కొద్దీ గాయపడ్డారు.



నెతన్యాహు వ్యాఖ్యలు కాల్పుల విరమణ చర్చలను క్లిష్టతరం చేసే అవకాశం ఉంది. సోమవారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు హమాస్ చేసిన సంజ్ఞ ద్వారా ఈ చర్చలు పునరుద్ధరించారు. హమాస్ అమెరికన్ బందీలను విడుదల చేసినప్పుడు మాత్రమే ముందడుగు పడనుంది. ట్రంప్ ప్రస్తుతం మధ్యప్రాచ్య పర్యటనలో ఉన్నారు. తన పేరుకు మరో కాల్పుల విరమణను క్రెడిట్ తీసుకోవాలని ఆశిస్తున్నారు. అదే సమయంలో, నెతన్యాహు వైఖరి ఆయనకు, ట్రంప్ కు మధ్య పెరుగుతున్న అంతరాన్ని సూచిస్తుంది. ఈ పరిణామాలను చూస్తుంటే, అమెరికా-ఇజ్రాయెల్‌కు ఈ విధంగా సహాయం చేస్తూనే ఉంటుందా లేదా దానిలో కోత విధిస్తుందా అనేది ఆసక్తికరంగా మారింది.

## బుమ్రా వద్దే వద్దు!.. కెప్టెన్‌గా ఆ ఇద్దరిలో ఒకరు బెటర్: టీమిండియా మాజీ కోచ్




భారత టెస్టు జట్టు కొత్త కెప్టెన్ అంశంపై టీమిండియా మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి తన అభిప్రాయం పంచుకున్నాడు. జస్‌ప్రీత్ బుమ్రా ను మాత్రం ఎట్టిపరిస్థితుల్లోనూ సారథిగా నియమించకూడదని యాజమాన్యానికి సూచించాడు. పేస్ దళ నాయకుడికి బదులు యువ ఆటగాడికి పగ్గాలు అప్పగిస్తే బాగుంటుందంటూ ఇద్దరు స్టార్ల పేర్లు చెప్పాడు.

### దిగ్గజాల వీడ్కోలు

కాగా ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ 2025-27 సీజన్ భారత్- ఇంగ్లండ్ సిరీస్‌తో మొదలు కానున్న విషయం తెలిసిందే. స్టోక్స్ బృందంతో ఐదు టెస్టుల్లో తలపడేందుకు టీమిండియా అక్కడకు వెళ్లనుంది. అయితే, ఈ కీలక పర్యటనకు ముందు కెప్టెన్ రోహిత్ శర్మ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇక దిగ్గజ బ్యాటర్ విరాట్ కోహ్లి కూడా రోహిత్ బాటలోనే సంప్రదాయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఈ క్రమంలో భారత జట్టు కొత్త కెప్టెన్, నాలుగో నంబర్‌లో బ్యాటింగ్ చేసే ఆటగాడు ఎవరన్న అంశాలు చర్చకు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఐసీసీ రివ్యూ షోలో భాగంగా ప్రజెంటర్, బుమ్రా సతీమణి సంజనా గణేషన్‌తో రవిశాస్త్రి తన అభిప్రాయాలు పంచుకున్నాడు.

### బుమ్రానే ఫస్ట్ చాయిస్.. కానీ వద్దే వద్దు

"నా వరకైతే.. ఆస్ట్రేలియా సిరీస్ తర్వాత కచ్చితంగా జస్‌ప్రీత్ బుమ్రానే కెప్టెన్‌గా ప్రథమ ప్రాధాన్యం ఇవ్వగలిగే ఆటగాడు. అయితే, నేను జస్‌ప్రీత్ సారథి కావాలని కోరుకోవడం లేదు. ఎందుకంటే.. కెప్టెన్‌గా ఉంటే అతడిపై అదనపు భారం పడుతుంది. బౌలర్‌గానూ బుమ్రా సేవలు కోల్పోయే పరిస్థితి వస్తుంది. అతడు తన శరీరాన్ని మరీ ఎక్కువగా కష్టపెట్టకూడదు. తీవ్రమైన వెన్నునొప్పి తర్వాత ఇటీవలే బుమ్రా తిరిగి మైదానంలో అడుగుపెట్టాడు. ఐపీఎల్ ఆడుతున్నాడు.

### ఒత్తిడికి లోనయ్యే అవకాశం

అయితే, అక్కడ కేవలం నాలుగు ఓవర్ల బౌలింగ్ కోటా మాత్రమే ఉంటుంది. కానీ టెస్టుల్లో 10- 15 ఓవర్లు వేయాల్సి ఉంటుంది. ఇలా బౌలర్‌గా, కెప్టెన్‌గా అదనపు భారం పడితే అతడు తీవ్రమైన ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉంది" అని రవిశాస్త్రి పేర్కొన్నాడు.

### ఆ ఇద్దరిలో ఒకరు బెటర్

ఇక యువ ఆటగాళ్లకు కెప్టెన్సీ ఇస్తే బాగుంటుందంటూ.. "కెప్టెన్‌గా శుబ్‌మన్ సరైన వాడు అనిపిస్తోంది. అతడికి అవకాశం ఇస్తే బాగుంటుంది. అతడి వయసు 25- 26 ఏళ్ల మధ్య ఉంటుంది. సారథిగా తనను తాను నిరూపించుకుంటే.. దీర్ఘకాలం కొనసాగల సత్తా అతడికి ఉంది.రిషభ్ పంత్‌ను పక్కన పెట్టే వీలు లేదు. నా దృష్టిలో టీమిండియా టెస్టు కొత్త కెప్టెన్లుగా వీరిద్దరిలో ఒకరే అత్యుత్తమ ఎంపిక. మరో దశాబ్దకాలం పాటు టీమిండియాకు ఆడగలరు.ఇప్పటికే ఇద్దరూ ఐపీఎల్‌లో జట్లకు కెప్టెన్లుగా వ్యవహరిస్తున్నారు.

వారికి ఆ అనుభవం కూడా పనికివస్తుంది. అందుకే గిల్, పంత్‌లలో ఒకరికి టీమిండియా కెప్టెన్‌గా అవకాశం ఇస్తే బాగుంటుంది" అని రవిశాస్త్రి అభిప్రాయపడ్డాడు. గా జూన్ 20 నుంచి టీమిండియా- ఇంగ్లండ్ మధ్య టెస్టు సిరీస్ మొదలుకానుంది. కాగా గతంలో ఇంగ్లండ్ పర్యటనలో ఓసారి భారత టెస్టు జట్టు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఇటీవల ఆస్ట్రేలియా టూర్‌లో భాగంగా బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో పెర్త్, సిడ్నీ టెస్టుల్లో టీమిండియాకు సారథ్యం వహించాడు. ఈ ఐదు టెస్టుల సిరీస్‌లో పెర్త్‌లో మాత్రమే గెలిచిన భారత జట్టు.. 1-3తో ట్రోఫీని చేజార్చుకుంది.

## బాబర్ ఆజం వరల్డ్ ఎలెవన్: కోహ్లి, బుమ్రాలకు దక్కని చోటు.. ఆ ఇద్దరికి స్థానం

పాకిస్తాన్ స్టార్ బ్యాటర్, మాజీ కెప్టెన్ బాబర్ ఆజం టీ20 ఫార్మాట్లో తన అత్యుత్తమ జట్టును ప్రకటించాడు. తన వరల్డ్ ఎలెవన్‌లో తనతో పాటు టీమిండియా దిగ్గజ బ్యాటర్ విరాట్ కోహ్లి , ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా లకు మాత్రం బాబర్ చోటివ్వలేదు.

టీమిండియా నుంచి ఆ ఇద్దరు

అయితే, భారత్ నుంచి మరో ఇద్దరు ఆటగాళ్లను మాత్రం బాబర్ ఆజం తన జట్టుకు ఎంపిక చేసుకున్నాడు. అంతర్జాతీయ పొట్టి ఫార్మాట్‌లో? దుమ్మురేపిన రోహిత్ శర్మతో పాటు.. టీమిండియా టీ20 జట్టు ప్రస్తుత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌లకు చోటిచ్చాడు. కాగా ఇంటర్నేషనల్ టీ20 క్రికెట్‌లో రోహిత్ శర్మ అత్యధిక పరుగుల వీరుడిగా ఉన్నాడు.హిట్‌మ్యాన్ ఖాతాలో 4231 పరుగులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో పవర్ హిట్టర్‌గా పేరొందిన రోహిత్‌ను బాబర్ ఆజం తన జట్టులో ఓపెనర్‌గా ఎంపిక చేసుకున్నాడు. అతడికి జోడీగా పాకిస్తాన్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్‌కు స్థానం ఇచ్చాడు.ఇక వన్‌డౌన్‌లో పాక్‌కే చెందిన ఫఖర్ జమాన్‌ను సెలక్ట్ చేసుకున్న బాబర్.. మిడిలార్డర్‌లో ధనాధన్ దంచికొట్టే సూర్యకుమార్ యాదవ్‌ను నాలుగో నంబర్ బ్యాటర్‌గా ఎంచుకున్నాడు. అదే విధంగా ఇంగ్లండ్ విధ్వంసకర వీరుడు జోస్ బట్లర్, సౌతాఫ్రికా హార్డ్ హిట్టర్ డేవిడ్ మిల్లర్‌లను ఐదు, ఆరు స్థానాలకు ఎంపిక చేసుకున్నాడు.

ఏకైక స్పిన్నర్

ఏడో స్థానంలో సౌతాఫ్రికా పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్ మార్కో యాన్సెన్‌కు చోటు ఇచ్చిన బాబర్ ఆజం.. ఎనిమిదో స్థానానికి అఫ్గనిస్తాన్ మేటి స్పిన్నర్ రషీద్ ఖాన్‌ను ఎంచుకున్నాడు. ఇక పేస్ దళంలో ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌తో పాటు ఆసీస్‌కే చెందిన మరో ఫాస్ట్‌బౌలర్ మిచెల్ స్టార్క్‌లకు బాబర్ తన జట్టులో స్థానం ఇచ్చాడు. వీరితో పాటు ఇంగ్లండ్ పేసర్ మార్క్‌వుడ్‌ను పేస్ దళంలో చేర్చాడు. తన జట్టులో పవర్ హిట్టర్లతో పాటు విలక్షణ బౌలర్లు ఉన్నారని.. అందుకే ఈ టీమ్ సమతూకంగా ఉంటుందని బాబర్ ఆజం చెప్పుకొచ్చాడు. ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ అతడు ఈ మేరకు వ్యాఖ్యలు చేశాడు. కాగా టీ20 ప్రపంచకప్-2024లో కనీసం గ్రూప్ దశను కూడా దాటకుండానే పాకిస్తాన్ నిష్క్రమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బాబర్ ఆజంను కెప్టెన్సీ నుంచి తప్పించిన పాకిస్తాన్ క్రికెట్ బోర్డు.. వికెట్ కీపర్ బ్యాటర్ మహ్మద్ రిజ్వాన్‌ను వన్డే, టీ20 జట్ల కెప్టెన్‌గా నియమించింది. అయితే, అతడి సారథ్యంలోనూ పాక్ ఘోర పరాభవాలు చవిచూస్తోంది. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికాలలో వన్డేలు గెలవడం మినహా చెప్పుకోదగ్గ విజయాలేవీ సాధించలేదు. ఇక ఇటీవల నిర్వహించిన ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025లో రిజ్వాన్ బృందం ఒక్క గెలుపు కూడా లేకుండానే టోర్నీని ముగించింది. అయితే, ఈ రెండు సందర్భాల్లోనూ రోహిత్ శర్మ సారథ్యంలోని టీమిండియా ఐసీసీ ట్రోఫీలు గెలవడం విశేషం. కాగా టీ20 ప్రపంచకప్ టోర్నీలో భారత్ విజేతగా నిలిచిన తర్వాత రోహిత్, కోహ్లి అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. తాజాగా ఈ ఇద్దరూ టెస్టులకు కూడా రిటైర్మెంట్ ఇచ్చారు. ప్రస్తుతం ఐపీఎల్‌తో పాటు వన్డేలలోనూ కొనసాగుతున్నారు.




బాబర్ ఆజం వరల్డ్ ఎలెవన్:

రోహిత్ శర్మ, మహ్మద్ రిజ్వాన్, ఫఖర్ జమాన్, సూర్యకుమార్ యాదవ్, జోస్ బట్లర్, డేవిడ్ మిల్లర్, మార్కో యాన్సెన్, రషీద్ ఖాన్, ప్యాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్, మార్క్‌వుడ్.




## ఆర్సీబీని గెలిపిస్తాం కదా!..
## అంతా కోహ్లి మయం.. ఆ ప్రభావం ఉండదు




టీమిండియా దిగ్గజ బ్యాటర్ విరాట్ కోహ్లి కి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అంతర్జాతీయ క్రికెట్‌లో సచిన్ టెండుల్కర్ (100) తర్వాత అత్యధిక శతకాలు బాదిన ఆటగాడిగా కోహ్లి (82) కొనసాగుతున్నాడు. ఇక టీ20 ప్రపంచకప్-2024 తర్వాత అంతర్జాతీయ పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన ఈ రికార్డుల రారాజు.. ఇటీవలే టెస్టు ఫార్మాట్‌కు కూడా వీడ్కోలు పలికాడు. ప్రస్తుతం ఐపీఎల్‌తో పాటు.. టీమిండియా తరఫున వన్డేల్లోనూ కొనసాగుతున్నాడు కోహ్లి.

అంతా కోహ్లి మయం..

ఈ క్రమంలో ఇటీవల వ్యక్తిగత పని పూర్తి చేసుకొని తిరిగొస్తుండగా మైదానంలో ఒక అభిమాని ఎందుకు టెస్టులకు రిటైర్మెంట్ తీసుకున్నావని కోహ్లిని అడిగాడు. ఇందుకు స్పందిస్తూ 'ఆర్సీబీని గెలిపిస్తాం కదా' అని కోహ్లి జవాబిచ్చాడు. ఈ సీజన్‌లో బెంగళూరుకు టైటిల్ అందించాలని అతను ఎంత పట్టుదలగా ఉన్నాడో అర్థమవుతుంది. కోహ్లి బ్యాటింగ్‌లోనూ అది కనిపిస్తోంది. ఐపీఎల్-2025 (%ఖూా% 2025)లో ఇప్పటికి 11 ఇన్నింగ్స్‌లలో ఏకంగా 7 అర్ధసెంచరీలతో ఇప్పటికే 505 పరుగులు సాధించిన కోహ్లి నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. టెస్టు ఫార్మాట్‌కు అనూహ్యంగా రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత మొదటిసారి కోహ్లి మైదానంలోకి దిగుతుండటంతో అందరి దృష్టి అతనిపైనే ఉంది. గురువారం అతడి ప్రాక్టీస్ సెషన్ సమయంలో కూడా చిన్నస్వామి స్టేడియంను ఫ్యాన్స్ హోరెత్తించారు. వందల సంఖ్యలో హాజరైన అభిమానులు కోహ్లి ప్రతీ కదలికపై సందడి చేశారు. దాదాపు గంట పాటు అతను నెట్స్‌లో ప్రాక్టీస్ చేశాడు. కోహ్లి ఉన్నంత సేపూ అతని పేరు తప్ప అక్కడ మరేమీ వినిపించలేదు.

భారీ స్థాయిలో స్పందన

కోల్‌కతాతో శనివారం జరిగే మ్యాచ్‌లోనూ ఇదే పరిస్థితి ఉండవచ్చు. కోహ్లి టెస్టుల నుంచి రిటైర్ అయిన తర్వాత కొందరు వీరాభిమానులు సోషల్ మీడియాలో ఒక సందేశాన్ని పంచుకున్నారు. 'కింగ్'పై తమ అభిమానాన్ని ప్రదర్శిస్తూ, టెస్టు క్రికెటర్‌గా కోహ్లిని గుర్తు చేస్తూ ఐపీఎల్ మ్యాచ్‌కు కూడా తెలుపు రంగు టెస్టు జెర్సీలతో స్టేడియానికి రావాలని పిలుపునిచ్చారు. ఇందుకు భారీ స్థాయిలో స్పందన లభించింది.

ఎలాంటి ప్రభావం చూపదు

ఈ రకంగా చూస్తే శనివారం ఆర్సీబీ రెగ్యులర్ జెర్సీ 'రెడ్ అండ్ గోల్డ్'లో కాకుండా 'విరాట్ 18' వైట్ జెర్సీలే మైదానాన్ని ముంచెత్తవచ్చు. అయితే విరాట్‌పై మైదానం బయటి స్పందనలు, వ్యాఖ్యలు ఎలాంటి ప్రభావం చూపించవని... ఏకాగ్రత చెదరకుండా తనదైన శైలిలో ఎప్పటిలాగే అతను బాగా ఆడి మ్యాచ్‌ను గెలిపించాలనే ఏకైక లక్ష్యంతోనే బరిలోకి దిగుతున్నాడని ఆర్సీబీ డైరెక్టర్ మో బొబాట్ వ్యాఖ్యానించారు. కాగా ఉగ్రవాదులను మట్టుబెట్టేందుకు భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో భారత్- పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో వారం పాటు వాయిదా పడిన ఐపీఎల్ తాజా ఎడిషన్ శనివారం (మే 17) నుంచి పునః ప్రారంభం కానుంది. ఆర్సీబీ-కోల్‌కతా జట్ల మధ్య జరిగే శనివారం నాటి మ్యాచ్‌కు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదిక. ఇదిలా ఉంటే.. కొత్త కెప్టెన్ రజత్ పాటిదార్ సారథ్యంలో ఆర్సీబీ ఈసారి అద్భుత ప్రదర్శన కనబరుస్తోంది. ఇప్పటికి పదకొండు మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న బెంగళూరు జట్టు.. ఎనిమిదింట గెలిచి పదహారు పాయింట్లతో పట్టికలో రెండో స్థానంలో కొనసాగుతోంది. కోల్‌కతాపై తాజా మ్యాచ్‌లో గెలిచి ప్లే ఆఫ్స్ బెర్తు ఖరారు చేసుకోవాలనే పట్టుదలతో ఉంది.

## ఇంగ్లండ్ టూర్:
## వారినే ఎంపిక చేయమని సెలక్టర్లకు బీసీసీఐ ఆదేశం!?




ఐపీఎల్-2025 ముగిసిన తర్వాత టీమిండియా ఆటగాళ్లు అంతర్జాతీయ షెడ్యూల్‌తో బిజీకానున్నారు. ఇందులో భాగంగా భారత జట్టు తొలుత ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. ఇరుజట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల సిరీస్‌తో ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ 2025-27 సీజన్ ఆరంభం కానుంది.

తొలుత అనధికారిక టెస్టులు

అయితే, అంతకంటే ముందే భారత్-'ఎ'- ఇంగ్లండ్ లయన్స్ తో తలపడనుంది. ఇరు జట్ల మధ్య రెండు అనధికారిక టెస్టులు జరుగుతాయి. మే 30 నుంచి తొలి మ్యాచ్, జూన్ 6 నుంచి రెండో మ్యాచ్ జరుగుతాయి. ఆ తర్వాత భారత సీనియర్ జట్టు, భారత 'ఎ' టీమ్ మధ్య కూడా జూన్ 13 నుంచి ఒక నాలుగు రోజుల మ్యాచ్ జరుగుతుంది.

జైసూ, నితీశ్, గిల్, జురెల్ కూడా

ఈ నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత్-'ఎ' జట్టును ప్రకటించింది. ఈ క్రమంలో దేశవాళీ క్రికెట్ గత సీజన్‌లో అద్భుతంగా చెలరేగిన బ్యాటర్ కరుణ్ నాయర్‌కు భారత టెస్టు టీమ్‌లో పునరాగమనం చేసేందుకు మరో అవకాశం లభించింది. ఇంగ్లండ్ 'ఎ' జట్టుతో రెండు ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లలో తలపడేందుకు సెలక్టర్లు ఎంపిక చేసిన భారత 'ఎ' జట్టులో కరుణ్ నాయర్‌కు చోటు లభించింది. అదే విధంగా ఆస్ట్రేలియాతో బోర్డర్- గావస్కర్ ట్రోఫీ టెస్టు సిరీస్‌లో సభ్యులైన యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురేల్, నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, సర్ఫరాజ్ ఖాన్, ఆకాశ్‌దీప్‌లను కూడా భారత 'ఎ' జట్టుకి సెలక్టర్లు ఎంపిక చేశారు. ఇంగ్లండ్‌లో పరిస్థితులను అర్థం చేసుకునేందుకు యువ ఆటగాళ్లకు ఈ ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు సరైన అవకాశంగా సెలక్టర్లు భావించారు.

వారినే ఎంపిక చేయమని బీసీసీఐ ఆదేశం!?

అయితే, ఈ జట్టు ఎంపిక సమయంలో బీసీసీఐ ఆచితూచి అడిగేసిందంటూ బోర్డు సన్నిహిత వర్గాలు వార్తా సంస్థ %ఖూచీూ%కు ఆసక్తికర విషయాలు వెల్లడించాయి. "భారత్-'ఎ' జట్టు ఎంపిక విషయంలో ఒక విధమైన గందరగోళం నెలకొందనే చెప్పాలి. ఏ ఆటగాడిని తీసుకోవాలో అర్థం కాలేదు. అప్పుడు బీసీసీఐ సెలక్టర్లకు ఓ సలహా ఇచ్చింది. ఐపీఎల్-2025 ప్లే ఆఫ్స్‌నకు చేరని జట్ల నుంచి ఆటగాళ్లను ఎంపిక చేయమని చెప్పింది. వారికి ప్రాధాన్యం ఉండేలా చూసుకోమంది.

ఎందుకంటే.. భారత్-'ఎ' జట్టు మే 25న ఇంగ్లండ్‌కు బయలుదేరాల్సి ఉంది" అని బీసీసీఐ సన్నిహిత వర్గాలు వార్తా సంస్థతో చెప్పుకొచ్చాయి. కాగా ఇంగ్లండ్‌కు వెళ్లే భారత్-'ఎ' జట్టులో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుబ్‌మన్ గిల్, ఓపెనర్ సాయి సుదర్శన్‌లు ఉన్నారు. వీరి టీమ్ ప్లే ఆఫ్స్ రేసులో ముందుంది. మిగతా ఆటగాళ్ల జట్లు రాజస్తాన్ రాయల్స్ (యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్), సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఇషాన్ కిషన్, నితీశ్ రెడ్డి), చెన్నై సూపర్ కింగ్స్ (రుతురాజ్ గైక్వాడ్, ఖలీల్ అహ్మద్, అన్షుల్ కాంబోజ్ తదితరులు) ఇప్పటికే ప్లే ఆఫ్స్ పోటీ నుంచి నిష్క్రమించాయి.

ఇంగ్లండ్ పర్యటనకు ఎంపిక చేసిన భారత్- 'ఎ' జట్టు

అభిమన్యు ఈశ్వరన్ (కెప్టెన్), ధ్రువ్ జురేల్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కరుణ్ నాయర్, నితీశ్ కుమార్ రెడ్డి, శార్దుల్ ఠాకూర్, ఇషాన్ కిషన్, మానవ్ సుతార్, తనుశ్ కొటియాన్, ముకేశ్ కుమార్, ఆకాశ్‌దీప్, హర్షిత్ రాణా, అన్షుల్ కాంబోజ్, ఖలీల్ అహ్మద్, రుతురాజ్ గైక్వాడ్, సర్ఫరాజ్ ఖాన్, తుషార్ దేశ్‌పాండే, హర్ష్ దూబే, శుబ్‌మన్ గిల్, సాయిసుదర్శన్.

## 'ఈసారి హార్దిక్ అలా చేయడం లేదు..
## అందుకే ముంబై దూసుకెళ్తోంది'




### టీమిండియా దిగ్గజం ప్రశంసలు

ఐపీఎల్-2025 లో ముంబై ఇండియన్స్ ఆట తీరుపై టీమిండియా దిగ్గజం సునిల్ గావస్కర్ ప్రశంసలు కురిపించాడు. వరుస పరాజయాల తర్వాత డబుల్ హ్యాట్రిక్ కొట్టడం అద్భుతమని కొనియాడాడు. ఇందుకు హార్దిక్ పాండ్యా కెప్టెన్సీ ప్రధాన కారణమని గావస్కర్ ముంబై సారథిని ప్రశంసించాడు.

### గతేడాది చేదు అనుభవాలు

కాగా గతేడాది ముంబై ఇండియన్స్, హార్దిక్ పాండ్యాకు చేదు అనుభవం ఎదురైన విషయం తెలిసిందే. ఐదుసార్లు జట్టును చాంపియన్‌గా నిలిపిన రోహిత్ శర్మను కాదని పాండ్యాకు పగ్గాలు అప్పగించడాన్ని అభిమానులు జీర్ణించుకోలేకపోయారు. మైదానం లోపలా, వెలుపలా అతడిని హేళన చేస్తూ నిరుత్సాహపరిచారు.

### ఖేల్ ఖతమే అనుకున్నవేళ

ఈ క్రమంలో గతేడాది ముంబై పద్నాలుగింట కేవలం నాలుగు గెలిచి పాయింట్ల పట్టికలో అట్టడుగున పదో స్థానంతో సీజన్‌ను ముగించింది. తాజా ఎడిషన్‌లో తొలి ఐదు మ్యాచ్‌లలో నాలుగు ఓడిపోయింది. దీంతో ముంబై ఖేల్ ఖతమే అని అనుకున్న సమయంలో.. ఊహించని రీతిలో పుంజుకుంది.

### అంతా హార్దిక్ వెంట ఉన్నారు

వరుసగా ఆరు మ్యాచ్‌లు గెలిచి ప్లే ఆఫ్స్ రేసులో నిలిచింది. ఈ నేపథ్యంలో సునిల్ గావస్కర్ ముంబై జట్టు, హార్దిక్ పాండ్యా కెప్టెన్సీ తీరును కొనియాడాడు. స్టార్ స్పోర్ట్స్ షోలో మాట్లాడుతూ..

"గతేడాది సొంత జట్టు అభిమానుల నుంచే హార్దిక్‌కు మద్దతు లేదు. కానీ ఈసారి పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ముంబై ప్రేక్షకులు, ముంబై జట్టు మద్దతుదారులు అంతా హార్దిక్ వెంట ఉన్నారు. ప్రతి ఒక్కరు టీమ్‌ను గెలిపించాలని కోరుకుంటున్నారు. అందుకు తగ్గట్లుగానే ఆరంభంలో తడబడినా ముంబై అద్భుత రీతిలో తిరిగి పుంజుకుంది.

### హార్దిక్ ఈసారి అలా చేయడం లేదు

హార్దిక్ పాండ్యా ప్రభావం ఈసారి గట్టిగానే ఉంది. అతడు తన భావోద్వేగాలను మైదానంలో ఎక్కువగా కనిపించకుండా దాచేస్తున్నాడు. మిస్‌ఫీల్డ్ అయినప్పుడు, క్యాచ్‌లు జారవిడిచినపుడు ఫీల్డర్లకు మరేం పర్లేదు అన్నట్లుగా మద్దతుగానే ఉంటున్నాడు. ఒకవేళ కెప్టెన్ ఇలాంటపుడు అతిగా స్పందిస్తే.. ఫీల్డర్ కూడా డీలాపడిపోతాడు. అయితే, హార్దిక్ ఈసారి అలా చేయడం లేదు. అందుకే ముంబై ఇంత త్వరగా తిరిగి రేసులోకి వచ్చింది. అయినా.. వాళ్లకు ఇది అలవాటే. ముంబై ఇండియన్స్ అభిమానిగా ఆ జట్టు విజయపరంపర కొనసాగాలని ఆకాంక్షిస్తున్నా" అని సునిల్ గావస్కర్ పేర్కొన్నాడు.

### ధనాధన్

కాగా ఐపీఎల్-2025లో ముంబై ఇండియన్స్ ఇప్పటికి పన్నెండు మ్యాచ్‌లు పూర్తి చేసుకుని ఏడు గెలిచింది. పద్నాలుగు పాయింట్లతో పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతున్న హార్దిక్ సేన.. మిగిలిన రెండు మ్యాచ్‌లలో గెలిచి సగర్వంగా ప్లే ఆఫ్స్‌లో అడుగుపెట్టాలని పట్టుదలగా ఉంది. ఇక హార్దిక్ పాండ్యా వ్యక్తిగత ప్రదర్శన విషయానికొస్తే..

పదకొండు ఇన్నింగ్స్‌లో 158 పరుగులు చేసిన ఈ పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్.. పదమూడు వికెట్లు కూడా పడగొట్టాడు. మరోవైపు.. పవర్ హిట్టర్ సూర్యకుమార్ యాదవ్ 510 పరుగులతో ఆరెంజ్ క్యాప్ హోల్డర్‌గా ఉన్నాడు.

# నా రక్తం పతనం కోరుకుంటే.. ప్రభాస్ మాత్రం..



మంచు విష్ణు నటిస్తున్న 'కన్నప్ప' సినిమా జూన్ 27 విడుదల కానున్న విషయం తెలిసిందే. మహేశ్వరుడి భక్తుడు కన్నప్ప జీవిత ఆధారంగా తెరకెక్కుతున్న ఈ సినిమా విష్ణు కెరీర్ లోనే బిగ్గెస్ట్ మూవీ. 100 కోట్ల బడ్జెట్ తో పాన్ ఇండియా క్రేజ్ కు తగ్గట్టుగా సినిమాను రిలీజ్ చేస్తున్నారు. ఇక సినిమాకు పాజిటివ్ హైప్ వచ్చేలా ప్రస్తుతం విష్ణు అమెరికాలో ఉంటూ, అభిమానులతో సమావేశాలు, ఇంటర్వ్యూల ద్వారా సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నాడు. ఈ సినిమాలో ప్రధానంగా స్టార్ క్యాస్ట్ హైప్ క్రియేట్ చేస్తోంది. ముఖ్యంగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నందీశ్వరుడి పాత్రలో కనిపించబోతున్నాడు. ఇక అక్షయ్ కుమార్, మోహన్‌లాల్, కాజల్ అగర్వాల్ వంటి స్టార్ కాస్ట్ కీలక పాత్రల్లో కనిపించనుండటం ఆసక్తిని రేకెత్తిస్తోంది. ముఖేష్ కుమార్ సింగ్ డైరెక్షన్‌లో 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, AVA ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై ఈ సినిమా రూపొందుతోంది.విష్ణు కోసం గతంలో ప్రభాస్‌తో 'దేనికైనా రెడీ' సినిమాలో సర్ ప్రైజ్ ఇచ్చాడు. ఒక ఫోన్ కాల్ సీన్ కోసం డబ్బింగ్ చెప్పాడు. ఇక తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో విష్ణు, ప్రభాస్‌తో తన సన్నిహిత సంబంధం గురించి మరింత ఎమోషనల్ గా వివరణ ఇచ్చారు. విష్ణు మాట్లాడుతూ.. ప్రభాస్‌తో నాకు చాలా మంచి స్నేహ బంధం ఉంది, స్నేహపూర్వకంగా ఆయన్ని తిడతాను కూడా. ప్రభాస్ తను ఎంత పెద్ద స్టారో గుర్తించడు, ఎవరి గురించి పట్టించుకోడు, తన ప్రపంచంలో సంతోషంగా ఉంటాడు. కెరీర్ మొదటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి మార్పు లేదు" అని విష్ణు అన్నాడు. అలాగే ప్రభాస్ సింప్లిసిటీ గురించి విష్ణు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "ప్రభాస్‌కు నీవు ఎప్పటికీ మారకూడదని చెప్పాను, దానికి ఆయన నవ్వుతూ 'మారడానికి ఏం ఉంది, నేను ఎప్పుడూ ఇలాగే ఉంటాను కదా' అని అన్నాడు. అతనిలా జీవించడం చాలా అరుదు" అని విష్ణు పేర్కొన్నాడు. ప్రభాస్ ఆసియాలోనే అతిపెద్ద స్టార్‌లలో ఒకడిగా ఎదిగినప్పటికీ, అతని సింప్లిసిటీ అభిమానులను ఆకర్షిస్తుందని విష్ణు చెప్పాడు. తన కుటుంబంలో ఎదురవుతున్న సమస్యల గురించి కూడా విష్ణు భావోద్వేగంగా మాట్లాడాడు. "రక్తం పంచుకొని పుట్టిన వారే నా పతనం కోరుకుంటే.. ప్రభాస్ మాత్రం నేను సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాడు. మూడు లేదా ఆరు నెలలకు ఒకసారి కలిస్తే, మన స్నేహం ఎప్పటికీ ఉంటుందని, మనం భిన్నమైన జీవన శైలి నుంచి వచ్చామని ఆయన అన్నాడు" అని విష్ణు తన వివరణను వ్యక్తం చేశాడు. ఇక 'కన్నప్ప' సినిమా శివ భక్తుడైన కన్నప్ప కథ ఆధారంగా రూపొందుతోంది. ఈ సినిమాలో ప్రభాస్ నంది పాత్రలో, అక్షయ్ కుమార్ శివుడిగా, కాజల్ అగర్వాల్ పార్వతిగా కనిపించనున్నారు. మోహన్‌లాల్ కూడా ఓ కీలక పాత్రలో నటిస్తున్నాడు.

# ఎన్టీఆర్ ఫ్యాన్స్‌కు ప్రశాంత్ నీల్ బ్యాడ్ న్యూస్!



స్టార్ హీరో పుట్టిన రోజు వస్తోందంటే అభిమానులు చేసే హడావిడి, నిర్మాణ సంస్థలు చేసే హంగామా అంతా ఇంతా కాదు. చేస్తున్న సినిమాకు సంబంధించిన ఫస్ట్‌లుక్ పోస్టర్ లేదా గ్లింప్స్, టీజర్ లాంటివి విడుదల చేస్తూ అభిమానుల్ని సంతోషపరుస్తుంటారు. సినిమాకు వాళ్లలో ఉన్న హైప్‌ని మరింతగా పెంచి క్రేజ్‌ని తారా స్థాయికి తీసుకెళుతుంటారు. ఇదే తరహాలో యంగ్ టైగర్ ఎన్టీఆర్ సినిమా అప్ డేట్స్ కోసం అభిమానులు ఆశగా ఎదురు చూస్తున్నారు.యంగ్ టైగర్ ఎన్టీఆర్ పుట్టిన రోజు వేడుకలు ఈ నెల 20న భారీ స్థాయిలో జరగనున్నవిషయం తెలిసిందే. ఇదే ఏడాది ఎన్టీఆర్ భారీ పాన్ ఇండియా మూవీ %-%వార్ 2%-%తో బాలీవుడ్‌కు పరిచయం అవుతున్నారు. యష్‌రాజ్ ఫిలింస్ పస్పై యూనివర్స్‌లో భాగంగా అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న ఈ మూవీపై ఇప్పటికే బారీ అంచనాలు ఏర్పడ్డాయి. హృతిక్ రోషన్, కియారా అద్వానీ కీలక పాత్రల్లో నటిస్తుండగా ఎన్టీఆర్ ఇందులో రా ఏజెంట్‌గా పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో కనిపించనున్నట్టుగా తెలుస్తోంది. ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్ లేదా గ్లింప్స్ టీజర్‌లు ఎప్పుడెప్పుడు విడుదలవుతాయా అని అభిమానులు, సినీ లవర్స్ గత కొన్ని రోజులుగా ఆశగా ఎదురు చూస్తున్నారు. వారి ఎదురుచూపులకు తెరదించుతూ - వార్ 2 - టీమ్ ఎన్టీఆర్ బర్త్‌డే సందర్భంగా టీజర్‌ని రిలీజ్ చేయబోతోంది. ఇప్పటికే హృతిక్ రోషన్ ఈ సర్‌ప్రైజ్ గిఫ్ట్‌పై హింట్ ఇస్తూ సోషల్ మీడియాలో ఆసక్తికరమైన పోస్ట్‌ని షేర్ చేయడం, దానికి ఎన్టీఆర్ అంతే చమత్కారంగా రిప్లై ఇవ్వడం తెలిసిందే. శనివారం - వార్ 2 - మేకర్స్ కూడా - ఈ పుట్టిన రోజును %-%వార్ 2 - తో సెలబ్రేట్ చేసుకోండి%-% అంటూ ఎన్టీఆర్ అభిమానులకు క్లారిటీ ఇచ్చేసింది. అయితే ప్రశాంత్ నీల్ మాత్రం ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్ చెప్పేశాడు. ఈ మూవీతో పాటు ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న %-%డ్రాగన్%-%లో నటిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ మొదలైంది. సెట్‌లోకి ఎన్టీఆర్ కూడా ఎంటరయ్యాడు. అయితే ఎన్టీఆర్ పుట్టిన రోజున ఈ సినిమా నుంచి కూడా సర్ ప్రైజింగ్ అప్ డేట్ వస్తుందని, గ్లింప్స్‌ని రిలీజ్ చేస్తారని అంతా ఆశపడ్డారు. కానీ ఆ ఆశలపై నీళ్లు చల్లిన ప్రశాంత్ నీల్ టీమ్ తాజాగా ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్ చెప్పింది. గ్లింప్స్‌ను ఇప్పుడు రిలీజ్ చేయడం లేదని, మరో తేదీకి వాయిదా వేశామని వెల్లడించింది. దీంతో ఎన్టీఆర్ అభిమానులు ఫీలవుతున్నారు. ఆశ పెట్టి ప్రశాంత్ నీల్ ఇలా బాంబ్ పేల్చాడేంటని వాపోతున్నారు.

# Cinema

# చార్మీ.. చాలా రోజుల తరువాత ఇలా..



టాలీవుడ్‌లో ఒకప్పుడు గ్లామరస్ హీరోయిన్‌గా వెలుగొందిన చార్మీ కౌర్, చాలా రోజుల తర్వాత తన ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేసింది. తన 38వ పుట్టిన రోజు సందర్భంగా ఆమె ఈ ఫోటోను అప్‌లోడ్ చేసింది. చార్మీ ఈ ఫోటోలో ఎప్పటిలాగే అందంగా, ఎనర్జిటిక్‌గా కని పించింది, ఆమె స్టైల్ అందరినీ ఆకర్షించింది. ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, అభి మానుల నుంచి శుభా కాంక్షలు వెల్లు వెత్తు తు న్నాయి. అను కోకుండా ఒక రోజు', 'లక్ష్మి' సినిమాలతో ఒకప్పుడు హీరోయిన్‌గా టాలీవుడ్‌లో స్టార్ డమ్ సంపాదించిన చార్మీ, 2015 తర్వాత నటనకు దూరమైంది. ఆమె నిర్మాతగా మారి, పూరి జగన్నాథ్‌తో కలిసి పూరి కనెక్ట్స్ బ్యానర్ పై పలు సినిమాలను నిర్మించింది. నిర్మాతగా ఆమె విజయవంతమైన ప్రయాణం సాగుతున్నప్పటికీ, ఆమె నటనను మిస్ అవుతున్నామని అభిమానులు అంటు న్నారు. చార్మీ చివరిసారిగా 2015లో 'మంత్ర 2' సినిమాతో నటిగా కనిపించింది. ఆ తర్వాత నటనకు పూర్తిగా దూరమై, నిర్మాణంపై దృష్టి సారించింది. అయితే, ఆమెకు ఇప్పటికీ నటనకు సంబంధించిన అవకాశాలు వస్తున్నాయని, కానీ ఆమె వాటిని సున్నితంగా తిరస్కరిస్తోందని సమాచారం. నిర్మాతగా ఆమె బిజీ షెడ్యూల్, కొత్త కథలపై ఫోకస్ ఆమెను నటనకు దూరంగా ఉంచుతున్నాయని టాక్. ఈ సందర్భంగా చార్మీ పుట్టినరోజు ఫోటో అభిమా నులకు సర్‌ప్రైజ్‌గా నిలిచింది. ఆమె ఈ ఫోటో లో బ్లాక్ అండ్ వైట్ డ్రెస్‌లో అద్భుతంగా కని పించింది, ఆమె అందం, స్టైల్ అందరినీ ఆకట్టు కుంది. "చార్మీ ఎప్పటిలాగే అద్భుతంగా ఉంది, మళ్లీ నటించాలని కోరు కుంటున్నాం" అని అభిమానులు కామెంట్స్ చేసు న్నారు. ఈ ఫోటో ఆమె పుట్టినరోజు సంద ర్భంగా అభిమానులకు ఓ చిన్న ట్రీట్‌గా నిలిచింది. చార్మీ నిర్మాతగా తన దృష్టిని కొన సాగిస్తు న్నప్పటికీ, ఆమె నటనకు తిరిగి రావాలని అభిమానులు కోరుకు ఒటున్నారు. ఆమె ఎనర్జిటిక్ పర్ఫామెన్స్‌లు, స్క్రీన్ ప్రెజెన్స్ ఇప్పటికీ అభిమానుల మదిలో నిలిచి ఉన్నాయి. ఆమె త్వరలో నటనలోకి రీఎంట్రీ ఇస్తుందా అనేది ఆసక్తికరంగా మారింది. ఇక నెక్స్ట్ నిర్మాతగా ఆమె విజయ్ సేతుపతి పూరి కాంబినేషన్ కోసం సిద్ధం అవుతున్నారు.

# పవన్ కెరీర్ లో ఈ గ్యాప్ మచ్చలా మిగలదుగా!



# అనసూయ.. నడముతో వయ్యారాల సెగ



అనసూయ భరద్వాజ్.. ఎలాంటి డ్రెస్ లో కనిపించినా కూడా తనదైన గ్లామర్ తో సరికొత్తగా కనిపిస్తూ ఉంటుంది. ఇటీవల షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో నాన్ స్టాప్ గా వైరల్ అవుతున్నాయి. పింక్ కలర్, మల్టీ కలర్ లెహంగా-చోలీ ధరించి అనసూయ చేసిన ఈ ఫొటో షూట్ ఫ్యాన్స్‌ని పూర్తిగా ఆకట్టు కుంటోంది. బోల్డ్ అటిట్యూడ్, క్యూట్ ఫేస్ ఎక్స్ప్రెషన్స్ అంతా కలసి ఈ ఫొటోలు స్పెషల్ గా నిలు స్తున్నాయి. రంగురంగుల దుస్తులు, పర్ఫెక్ట్ స్టైలింగ్ తో అనసూయ ఈ సారి మరీ అందంగా కనిపిస్తోంది. ఈ ఫోటోల్లో అనసూయ వేసిన మల్టీ కలర్ లెహంగా దుస్తులు అద్భుతంగా ఆకర్షిస్తున్నాయి. పైన వేసిన చోళీ పైన చిన్న చిన్న అద్దాలు, కట్లు వేస్తూ డిజైన్ చేసిన పద్ధతి, చీరని ఎగుర వేసిన ఫోటో పాజ్ అంతా చూసేవారికి ఒక కళాత్మక దృశ్యం లా కనిపిస్తోంది. ఈ లుక్‌లో అనసూయ స్టైల్, కాన్ఫిడెన్స్ రెండూ స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఫ్యాన్స్ మాత్రం ఈ ఫోటోలు చూసి కామెంట్స్ వర్షం కురిపిస్తున్నారు. 'అనసూయ గారూ.. మీరు వెన్నెలకంటే అందంగా ఉన్నారు', 'ఒక్క చూపుతో గుండెల్లో తుఫాను' అంటూ ఫ్యాన్స్ రియాక్షన్లు వెల్లువెత్తుతున్నాయి. అనసూయ ఈ మధ్యకాలంలో తన లుక్‌లతో, ఫ్యాషన్ స్టేట్‌మెంట్స్‌తో ఎక్కువగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అవుతోంది. అనసూయ కెరీర్ విషయానికి వస్తే, యాంకరింగ్ నుంచి సినిమాల వరకు తనదైన గుర్తింపు తెచ్చుకుంది. 'జబర్దస్త్' షోతో స్టార్ యాంకర్‌గా గుర్తింపు తెచ్చుకున్న అనసూయ, ఆ తర్వాత 'క్షణం', 'రంగస్థలం', 'పుష్ప' వంటి బిగ్ స్క్రీన్ ప్రాజెక్ట్‌లలో తన నటనతో కితాబు అందుకుంది. పుష్ప సినిమాలోని దాక్షాయిణి పాత్ర అయితే ప్రత్యేకంగా గుర్తింపు తెచ్చిపెట్టింది. తాజాగా అనసూయ వెబ్ సిరీస్‌లలోనూ బిజీ అవుతోంది. అలాగే అనసూయ మరికొన్ని ప్రాజెక్ట్స్‌లో నటిస్తోంది. అలాగే ఒక నటిగా మాత్రమే కాకుండా యాంకర్, మోడల్, వెబ్ సిరీస్ ఆర్టిస్ట్ ఇలా విభిన్న వేదికల్లో తనదైన ముద్ర వేసుకుంటూ వెళ్తోంది.



Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh, epaper. www.saisuryaa.com.saisuryaadaily @gmail.com